


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కర్నూలు నంద్యాల

శుక్రవారం। 15 ఆగస్టు 2025

పేజీలు 8


## 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు అంతా సిద్ధం




2లో

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఏర్పాటు చేసిన సభ ప్రాంగణం



దీపాల వెలుగులో వెలిగిపోతున్న కొండారెడ్డి బురుజు

## స్త్రీశక్తికి సర్వం సిద్ధం




2లో

- నేటి నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం
- అన్నీ ఏర్పాట్లు చేసిన ఆర్టీసీ అధికారులు

### ట్రాఫిక్ సమస్య నియంత్రణకు

## చర్యలు తీసుకుంటున్నాం

- రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్

**కర్నూలు, మేజర్ న్యూస్ :** కర్నూలు నగరంలో పెరిగిపోతున్న ట్రాఫిక్‌కు వల్ల ప్రజలు ఇబ్బందులు పడకుండా తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్

మిగతా 2లో



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర మంత్రి టీజీ.భరత్

## శ్రీమఠంలో వైభవంగా సర్వసమర్పణోత్సవాలు



ఊంజల సేవలో శ్రీ సుబుదేంద్ర తీర్థులు

- బృందావనం,మూలారాములకు విశిష్ట పూజలు
- ముగింపు సప్తరాత్రోత్సవాల్లో గ్రామోత్సవం

**మంత్రాలయం , మేజర్‌న్యూస్ :** శ్రీ గురురాయలు కోవెల అయిన మంత్రాలయం శ్రీ మఠంలో 354 వ సప్తరాత్రోత్సవాలు వైబవోపేతంగా నిర్వహించారు శ్రీ మఠం పీఠాదిపతులు

మిగతా 2లో










సూర్య
శుక్రవారం 15 ఆగస్టు 2025

# స్త్రీ శక్తికి సర్వం సిద్ధం..

**కర్నూలు జడ్పి, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తుంది. తాజాగా మహిళలకు ఇచ్చిన హామీ మేరకు ఉచిత బస్సు ప్రయాణానికి నేడు శ్రీకారం చుట్టనున్నారు. మహిళల సాధికారత కోసం స్త్రీ శక్తి పథకం ప్రవేశపెట్టినట్లు ప్రభుత్వం చెబుతుంది. నేడు రాష్ట్ర రాజధానిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ పథకాన్ని ప్రారంభించనుండగా కర్నూలు జిల్లాలో సాయంత్రం 4గంటలకు మంత్రి టీజీ భరత్ ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించనున్నారు. నేడు సాయంత్రం 5గంటల నుండి ఈ పథకం వర్తిస్తుంది.

కర్నూలు జిల్లాలో మొత్తం 390 ఆర్టీసి బస్సులు ఉన్నాయి. ఇందులో మొత్తం 270బస్సులు మహిళల ఉచిత ప్రయాణానికి అధికారులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వాటిలో పల్లె వెలుగు 186, అల్ట్రా పల్లెవెలుగు 2, ఎక్స్‌ప్రెస్ బస్సులు 82, సిటీ ఆర్డినరీ, సిటీ మెట్రో ఎక్స్‌ప్రెస్‌లు లేవు. దీంతో ఈ బస్సులు కేటాయించినా మహిళలకు ఉపయోగం లేకుండా పోయింది.

**నేటి నుండి ఉచిత బస్సు ప్రయాణం అమలు కానుంది :** ఉచిత బస్సు ప్రయాణానికి ఆర్టీసి అధికారులు ప్రభుత్వ నిబంధనల మేరకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఆర్టీసిలో ఉన్న 70 శాతం బస్సులను ఈ పథకం కింద వర్తించనున్నాయి. ఉచిత ప్రయాణానికి ఐదు రకాల బస్సుల్లో అనుమతిస్తున్నట్లు అధికారులు తెలిపారు. దీంతో మహిళా ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరగనుంది. రద్దీకి తగ్గట్లుగానే ఆర్టీసి అధికారులు బస్సులను ఏర్పాటు చేశారు. ఇందులో బాలికలు, మహిళలు, ట్రాన్స్ జెండర్స్ ఈ పథకం కిందికి రానున్నారు.

**ఉచిత బస్సులు ఇవే :** పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, సిటీ మెట్రో ఎక్స్‌ప్రెస్ ఈ ఐదు రకాల బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించనున్నారు.

**ఉచిత ప్రయాణం వర్తించని బస్సులు :** సూపర్ లగ్జరీ, అల్ట్రా డీలక్స్, సప్తగిరి ఎక్స్‌ప్రెస్, స్టార్ లైనర్, నాన్ స్టాప్ సర్వీసులు, అంతర్ రాష్ట్ర సర్వీసులు, కాంట్రాక్టు బస్సులు, ప్యాకేజీ టూర్స్, ఇంద్రాలాంటి ఏసి బస్సులు వర్తించవు. అంతేకాక ఘాట్ సెక్షన్ ఉన్న రూట్‌లలో ఉచిత ప్రయాణం వర్తించదని అధికారులు పేర్కొంటున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఘాట్ మార్గం ఉన్న శ్రీశైలంకు ఉచిత బస్సు సర్వీసులు మినహాయింపు ఇచ్చారు.

**ఉచిత బస్సు ప్రయాణం ఎలా పొందాలి :** బస్సు ఎక్కే ముందు బాలికలు, మహిళలు, ట్రాన్స్ జెండర్లు రాష్ట్రానికి చెందిన వారై ఉండాలి. రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన ఏదైనా గుర్తింపు కార్డులైన ఆధార్, రేషన్, ఓటరు కార్డులను తమ వెంట తెచ్చుకోవాల్సి ఉంటుంది. బస్సు ఎక్కిన వెంటనే తప్పనిసరిగా తమ గుర్తింపు కార్డును చూపించి జీరో ఫేర్ టికెట్ తీసుకోవాల్సి ఉంటుంది. లేకపోతే వారికి జరిమానా లేదా టిక్కెట్టు డబ్బులు వసూలు చేయబడతాయి.

**జీరో ఫేర్ టికెట్ :** జీరో ఫేర్ టికెట్‌లో ఎక్కడి నుండి ఎక్కడికి వెళ్లాలో కండక్టర్‌కు చెబితే అందుకు సంబంధించిన టికెట్టు ఇస్తారు. అందులో రాష్ట్ర ప్రభుత్వంచే సబ్సిడీతో కూడిన టికెట్టు ఉంటుంది. ఇందులో ఎక్కడి నుండి ఎక్కడికో ఊరు పేరు, చార్జి ఎంత అవుతుందో, సబ్సిడీ ఎంత వస్తుందో ప్రింట్ అయ్యి ఉంటుంది. మహిళలకు ఎంత సబ్సిడీ తీసేసి జీరో టికెట్టు ఇవ్వబడుతుంది. టికెట్టులో బస్సు నంబరు, దూరం ఉంటుంది. ఇప్పటి నుండి ప్రతి సారి టికెట్టులో మహిళలు ఎంత లబ్దిపొందుతారో టికెట్‌లో చూపించబడుతుంది.

## 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు అంతా సిద్ధం

**కర్నూలు, మేజర్ న్యూస్ :** జాతిపిత మహాత్మా గాంధీ, భారత స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగా లభించిన స్వేచ్ఛకు గుర్తుగా ప్రతి సంవత్సరం జరుపుకునే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల కు కర్నూలు జిల్లా సిద్ధమైంది. శుక్రవారం ఉదయం 9: 05 గంటలకు కర్నూలు పోలీస్ పెరేడ్ మైదానంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా, దేశభక్తి ప్రతిబింబించేలా జరగనున్నా యి. ఈ వేడుకలకు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖామాత్యులు టి.జి. భరత్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసు దళ గౌరవ వందనాన్ని స్వీకరించనున్నారు. అనంతరం, రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం, భవిష్యత్ లక్ష్యాలపై స్వాతంత్ర్య దినోత్సవ సందేశాన్ని ప్రజలకు అందజేయను న్నారు. జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా. ఆదేశాల మేరకు అధికారులు అన్ని విభాగాల ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. కార్యక్రమం ఉదయం 8:55 గంటలకు ప్రారంభమవుతుందని, 9:15 గంటలకు రాష్ట్ర మంత్రి టీజీ భరత్ జాతిని ఉద్దేశించి ప్రసంగం ఉంటుందని వివరించారు. ఈ వేడుకల్లో, జిల్లాలో వివిధ విభాగాల్లో అత్యుత్తమ సేవలందించిన 400 మంది అధికారులు, సిబ్బందికి "ఉత్తమ అధికారుల" ప్రశంసా పత్రాలను మంత్రి టీజీ భరత్, కలె క్టర్ పి. రంజిత్ బాషా చేతుల మీదుగా ప్రదానం చేయనున్నారు. ప్రజలను అలరించే సాంస్కృతిక విభాగంలో, పాఠశాలలు మరియు కళాశాలల విద్యార్థులు దేశభక్తి నృత్యాలు, గీతాలు, నాటికలు ప్రదర్శించనున్నారు. వీటిలో భారత స్వాతంత్ర్య పోరాట ఘట్టాలు, జాతీయసమైక్యత, మహిళా శక్తి, సాంకేతికాభివృద్ధి వంటి అంశాలు ప్రతిబింబించనున్నాయి. వేడుకలలో ప్రత్యేక ఆకర్షణగా, జిల్లాలోని 19 వివిధ శాఖల అభివృద్ధిని ప్రతిబింబించేస్టాళ్లు ఏర్పాటు చేయబడ్డాయి. అదేవిధంగా, 13 విభిన్న శాఖల శకట ప్రదర్శనలు కూడా నిర్వహించబడి, వ్యవసాయం, ఆరోగ్యం, విద్య, అగ్నిమాపక, అటవీ, పౌర సరఫరాలు, సహకార, గృహనిర్మాణం, మహిళా శక్తి వంటి రంగాలలో ప్రభుత్వ విజయాలను ప్రజలకు చూపించనున్నాయి. అధికారులు, ప్రజా ప్రతినిధులు, పోలీసు విభాగం, వివిధ శాఖల సిబ్బంది, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని ఈ వేడుకలను విజయవంతం చేయనున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మైదానమంతా దేశభక్తి జెండాలతో, పూల అలంకరణలతో ముస్తాబవుతుందని అధికారులు తెలిపారు.



**NANDYAL MUNICIPALITY**
e-procurement Tender Notice No.11/2025-26/E1, Dt :14.08.2025

15వ ఆర్థిక సంఘం నిధులు మరియు మునిసిపల్ సాధారణ నిధులతో రూ.141.07 లక్షలతో 13 పనులు అర్హులైన కాంట్రాక్టర్ల నుంచి టెండర్లు స్వీకరించబడును. వివరాలకు e-procurement.gov.in నుండి పొందగలరు.

కమీషనరు,
నంద్యాల పురపాలకసంఘం.

### ఫిరోజ్‌ను సత్కరించిన కూరగాయల మార్కెట్ కమిటీ

నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ : నంద్యాల పట్టణంలోని గాంధీ చౌక్‌లోని కూరగాయల వ్యాపారస్తులు నూతనంగా ఎన్నుకున్న కమిటి సభ్యులు టీడీపీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు.

## శ్రీ మఠంలో వైభవంగా సర్వసమర్పణోత్సవాలు

**(మొదటి పేజీ తరువాయి)**

శ్రీ సుభుదేంద్ర తీర్థులు .. ఏడు రోజుల పాటు మంత్రాలయం వేదమంత్రోచ్చారణలతో పులకించింది.. గురు రాఘవేంద్ర స్వాముల వారి నామస్మరణ పురవీదులను ఆద్యాత్మిక పరిమళం శోభిల్లింది. గురువారం సర్వ సమర్పణోత్సవంతో ఉత్సవాలు ముగింపు గావించద్దాయి. ఉదయం నుండి ఆలయంలో బృందావనంతో పాటు మూలారాములకు విశేష పూజలు చేపట్టారు. పీఠాదిపతుల చేతుల మీదుగా ఉత్సవ మూర్తి గ్రామోత్సం చేపట్టారు. ఉత్సవమూర్తి దర్శనంతో మంత్రాలయం పూర్వ గ్రామంలో భక్తి భావం కలిసి వచ్చింది. ఈ కార్యక్రమంలో శ్రీ మఠం అధికారులు పాల్గొన్నారు.



శ్రీ మఠంలో మూలారాములకు పూజలు చేపడుతున్న పీఠాదిపతులు

## ట్రాఫిక్ సమస్య నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నాం

అధికారులను ఆదేశించారు. నగరంలోని స్టేట్ గెస్ట్ హౌస్‌లో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, మున్సిపల్ కమిషనర్ పి. విశ్వనాథ్, డీఎస్పీ బాబు ప్రసాద్, ట్రాఫిక్ సీఐతో పాటు నగరంలోని పోలీస్ స్టేషన్ల సీఐలతో సమావేశం నిర్వహించారు. కర్నూలు నగరం విస్తరించి రోజురోజుకూ ట్రాఫిక్ సమస్య తీవ్రమవుతోందన్నారు. ఓల్డ్ టౌన్‌తో పాటు సిటీలోని ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్‌తో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని.. దీన్ని పరిష్కరించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని మంత్రి టి.జి భరత్ చెప్పారు. ఓల్డ్ సిటీలో వన్‌వే పెట్టడంతో పాటు వన్ సైడ్ పార్కింగ్ పెట్టాలని చెప్పారు. ఆటోల లైన్ సపరేట్‌గా పెట్టాలన్నారు. ఇందుకోసం అవసరమైన మార్కింగ్స్ ఏర్పాటుచేయాలన్నారు. ఇక ప్రధాన రోడ్లలో తోపుడుబండ్ల వల్ల ట్రాఫికు ఇబ్బంది కలగకుండా వారికి కేటాయించిన ప్రాంతాల్లోనే అమ్ముకునేలా మున్సిపల్, పోలీస్ శాఖలు సమన్వయం చేసుకొని పనిచేయాలన్నారు. నగరంలోని రెడ్‌జోన్ లిస్టును పోలీస్ శాఖకు అందించి ఈ ప్రాంతాల్లో ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌కు చెప్పారు. ఆర్టీసీ బస్సులను సిటీలో నుండి కాకుండా సిటీ బయట వెళ్లేందుకు ప్రణాళిక తయారుచేయాలని ఆర్టీసీ ఆర్.యం శ్రీనివాసులుకు చెప్పారు. అన్ని బస్సులు ఒకేసారి బయటకు రాకుండా కొన్నింటిని సిటీలో నుండి మరికొన్నింటిని సిటీ బయట నుండి వెళ్లేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. దీని వల్ల ట్రాఫిక్ సమస్య తగ్గే అవకాశం ఉందని చెప్పారు. దీనిపై నగరంలోని ప్రజలందరికీ అవగాహన కల్పించాలన్నారు. ఇక సర్కిల్స్ వద్ద అవసరమైనంత స్థలాన్ని ఉపయోగించుకొని వాహనదారులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. అనంతరం జిల్లాలో శాంతిభద్రతలపై ఎస్పీతో మాట్లాడారు. వైన్ షాపులు ఉన్న ప్రాంతాల్లో పబ్లిక్‌కు ఇబ్బంది కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై కఠినంగా వ్యవహరించాలన్నారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఇక అవసరమైన అన్ని ప్రాంతాల్లో సీసీ కెమెరాలు పెట్టాలన్నారు. వీటన్నింటిపై ప్రణాళిక తయారు చేసుకొని పోలీస్, మున్సిపల్, ఆర్టీసీ అధికారులు సమన్వయం చేసుకొని పనిచేయాలన్నారు. త్వరలో మరోసారి సమావేశమై పురోగతిపై చర్చిద్దామని మంత్రి టి.జి భరత్ చెప్పారు. నగర ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు తగ్గించడమే ధ్యేయమన్నారు. ఈ సమావేశంలో డిటిసి శాంతకుమారి పాల్గొన్నారు.

## అధిక వర్షాల వల్ల పంటలలో జాగ్రత్తలు అవసరం.. ఏడీఏ

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా సాగు చేసిన పంటలు నీటి ముంపుకు గురవుతున్నాయని పంటలకు నష్టం జరుగుతుందని ఎమ్మిగనూరు సహాయ వ్యవసాయ సంచాలకులు మహమ్మద్ ఖాద్రీ అన్నారు. ఆయన ఏవో కార్యాలయం నందు మాట్లాడుతూ ఈ వర్షం పత్తి, కంది, వేరుశనగ, ఉల్లి పంటలకు తీవ్రనష్టం కలుగుతుందని తెలిపారు. పత్తి పంటలో పిందెకాయా కాలిపోవడం, ఆకులు ఎర్రబారడం జరుగుతుందన్నారు. ఇందుకుగాను రైతులు ఎండ ఉన్నసమయంలో రైతులు పోటాషియం నైట్రేట్ 5గ్రాములు ఒక లీటర్నిటిలో లేదా యూరియా ద్రావణాన్ని వారం రోజుల వ్యవధిలో మార్చి మార్చి పిచికారి చేసుకోవాలన్నారు. కందిపంటలో కూడా ముంపుకు గురైన చోట నీటిని తీసివేసి య మారియాను, పిచికారి చేసుకోవాలన్నారు. వేరుశనగ పంట ప్రస్తుతం శాఖీయ దశ నుంచి పూత దశలో ఉంది. వర్షంపు నీటిని బయటకు పంపి తరువాత పొలంలో అంతర్భేద్యం చేసుకోవాలని అన్నారు. తిక్కఆకు మచ్చతెగులు ఆశించినందున హేగ్జాకొనజోల్ 1 మిల్లి లీటర్ను లీటర్నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలన్నారు.

## శ్రీశైలం జలాశయం మూడు గేట్ల నుంచి నీటి విడుదల

**-ఇన్ ఫ్లో 73,135 క్యూసెక్కులు -అవుట్ ఫ్లో 1,45,938 క్యూసెక్కులు**



**శ్రీశైలం,మేజర్ న్యూస్:** కృష్ణానది పరివాహక ప్రాంతమైన జూరాల ప్రాజెక్టు గేట్లు క్లోజ్ చేయటంతో శ్రీశైలానికి వరద ప్రవాహం మరింతగా తగ్గింది. దీంతో ఒక్కరోజులోనే శ్రీశైలం ప్రాజెక్టు నాలుగు గేట్లను మూసివేశారు. ప్రస్తుతం మూడు గేట్లు ద్వారా నాగార్జునసాగర్‌కు నీటి విడుదల చేస్తున్నారు. ఉదయం 7 గంటల వరకు 7 గేట్ల ద్వారా నీటి విడుదల చేస్తున్న అధికారులు వరద ప్రవాహం తగ్గుముఖం పట్టడంతో ఒక్కొక్క గేటును మూసివేసి మూడు గేట్ల ద్వారా 79,956 క్యూసెక్కులు రెండు జల విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి ద్వారా 65,982 క్యూసెక్కులు మొత్తంగా 1,45,938 క్యూసెక్కుల నీటిని నాగార్జున సాగర్ కు విడుదల చేస్తున్నారు. జూరాల,సుంకేసుల, హంద్రీ ప్రాజెక్టుల ద్వారా శ్రీశైలానికి 73,135 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోంది. కాగా జలాశయం బ్యాక్ వాటర్ ద్వారా పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ కు 20 వేల క్యూసెక్కులు, హెచ్ఎన్ ఎస్ఎస్ కు 2,818 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. గడచిన 24 గంటల వ్యవధిలో కుడిగట్టు జల విద్యుత్ కేంద్రంలో 30,413 క్యూసెక్కుల నీటిని వినియోగించుకొని 15.140 మిలియన్ యూనిట్లు,ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రంలో 39,410 క్యూసెక్కుల నీటిని వినియోగించుకొని 16.750 మిలియన్ యూనిట్ల విద్యుత్తు ఉత్పత్తి చేశారు. సాయంత్రం 6 గంటల సమయానికి డ్యాం నీటిమట్టం 881.90 అడుగులుగా నీటి నిల్వ సామర్థ్యం 198.3623 టీఎంసీలుగా నమోదైంది.

## మసీదులో దహనంపై వెంటనే చర్యలు తీసుకోవాలి– ముస్లీం ఫెడరేషన్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** ప్రకాశం జిల్లా త్రిపురంతకం మండలం దూపాడు గ్రామంలో మొన్న రాత్రి తాలం వేసి ఉన్న మసీదులోకి చొరబడి జానిమాజ్లు, ఇతర సామాగ్రి దహనం చేయడం దుర్మార్గమని ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిని గుర్తించి వెంటనే కఠినంగా శిక్షించాలని ముస్లీం ఫెడరేషన్ నాయకులు సుహైల్ రాణా, మహబూబ్ బాషాలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కోరారు. ఈ సందర్భంగా నంద్యాల పట్టణంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో మతసామరస్యాన్ని దెబ్బతీసేందుకు కొన్ని అసాంఘిక శక్తులు ప్రయత్నిస్తున్నాయని అన్నారు. అలాంటి వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. రాష్ట్ర న్యాయ, మైనార్టి సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెంటనే స్పందించి జరిగిన సంఘటనపై విచారణ కమిటి నియమించాలని మసీదుకు మరమ్మత్తులు చేసి పూర్వ వైభవం కల్పించాలని కోరారు.

# నీట మునిగిన పంటలకు నష్టపరిహారం అందించాలి

- ఉధృతంగా ప్రవహిస్తున్న బోనాసి సుద్ద వాగు
- నీట మునిగిన పంట పొలాలు.. మొక్కజొన్న సోయాబీన్ పంటలు నీటిపాలు
- ఎకరాకు రూ.40వేలు నష్టపరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలి : ఏపీ రైతు సంఘం డిమాండ్



**పాములపాడు ,మేజర్‌న్యూస్ :** జిల్లావ్యాప్తంగా గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు నీట మునిగిన పంటలకు ఎకరాకు 40000 రూపాయలకు చొప్పున నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏ రాజశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గురువారం మండలంలోని చిలిమిల్ల గ్రామ సమీపంలో నీట మునిగిన పంట పొలాలను ఆయన పరిశీలించారు ఈ సందర్భంగ ఎ రాజశేఖర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు ముఖ్యంగా ఆత్మకూరు పాములపాడు వెలుగోడు మిడుతూరు రుద్రవరం బండి ఆత్మకూరు మండలాలలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయన్నారు ఈ వర్షాలకు పంటలు పూర్తిగా నీట మునిగి దెబ్బతిన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఆరుగాలం కష్టించి రైతులు పంటలను వేసుకున్నారని అయితే వరుణుడు ఉగ్రరూపం దాల్చడంతో రైతులు కష్టాల పాలు అయ్యారన్నారు మిడుతూరు మండలంలోని జలకనూరు చెరువుకు గండి పడిందని అయితే ఇప్పటివరకు ఆ గండిని పూడ్చలేదని ఆయన అన్నారు ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారులు స్పందించి గండిని పూడ్చి నీట మునిగిన వందలాది ఎకరాల పంట నష్టాలను అంచనా వేయాలని ఆయన డిమాండ్ చేశారు మండలంలోని చెలిమిల్ల లింగాల ఇస్కాల గ్రామాలు పంట పొలాలు సుద్ధ వాగు బోనాసి ఉధృతికి ముఖ్యంగా మొక్కజొన్న సోయాబీన్ పంటలు కురుస్తున్న వర్షాలకు దెబ్బతిన్నాయన్నారు ఎస్ఆర్ఎంసికి హెడ్ లెటర్ పెట్టి బోనాసి సుద్ధ వాగు నీళ్లను మళ్లించి ఈ గ్రామాల పంట పొలాలు నీట మురగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అంతే కాకుండా ఇండ్లలోనికి కూడా వరద నీరు వచ్చి చేరుతుందని దానితో ఆయా గ్రామాల కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురైతున్నాం న్నారు వరద రాజు వరద రాజస్వామి ప్రాజెక్టుకు రెండు గేట్లు ఎత్తివేయడంతో ఆ నీరు సుద్ధ వాగు పొంగి వందలాది ఎకరాలు నీటమునిగాయన్నారు. కొత్తపల్లి మండలంలో బావాపురం నందికుంట మధ్య వాగు ఉదృతంగా ప్రవహిస్తుందన్నారు లో లెవెల్ రోడ్డు నిర్మాణం ఉండటం వల్ల ఈ ప్రభావంతో అక్కడ పంట పొలాలన్నీ నీటమునిగాయన్నారు దానితో మండలంలోని సింగరాజు పల్లె శివపురం ఎర్రమటం గ్రామాలకు ఆత్మకూరు రాకపోకలు కూడా నిలిచిపోయా



పంటను పరిశీలిస్తున్న ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏ.రాజశేఖర్

అన్నారు మిడుతూరు మండలంలోని జలగునూరు వద్ద చెరువుకు గండి పడిన సంఘటన తో చెరువు బలహీన పడిందని అక్రమ వాడకం వల్ల కూడా ఇది జరిగి ందన్నారు అనేకసార్లు కలెక్టర్ ఇరిగేషన్ అధికారులకు విన్నపించామని వారు పెడచెవిన పెట్టడంతోనే ఈరోజు జలకనూరు చెరువుకు గండిపడి వందలాది ఎకరాలు నీట మునిగి పంటలు దెబ్బతిన్నాయన్నారు సత్వరమే జిల్లా కలెక్టర్ వ్యవసాయ అధికారులు స్పందించి భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలన్నారు కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు డి సోమన్న మాట్లాడుతూ కౌలు రైతులు మొక్కజొన్న సోయాబీన్ పంటలు వేసుకొని ఈ వర్షాలకు ఎక్కువగా నష్టపోవడం జరిగిందని తక్షణమే వ్యవసాయ రెవెన్యూ అధికారులు నష్టపోయిన పంట వివరాలు నమోదు చేసుకుని రైతులకు తక్షణమే ఎకరాకు 40000 రూపాయలు అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి వెంకటేశ్వరరావు ఎస్

## ఎన్‌పిసిఐలో మ్యాపింగ్ కాని రైతులకు 20వ తేదీ వరకు గడువు

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** అన్నదాత సుఖీభవ పథకంలో జిల్లాలో 4,357మంది రైతుల బ్యాంకు ఖాతాలు భారత జాతీయ చెల్లింపుల సంస్థ ఎన్‌పిసిఐ కింద ఇప్పటికీ మ్యాప్ కాలేదు. అందులో 3,181ఖాతాలు గుర్తింపు పొందనివి ఉండగా, 1,176ఖాతాలు పూర్తిగా మ్యాప్ చేయబడలేదు. ఈ పరిస్థితిలో వీరికి పథకం కింద లభించే ఆర్థిక సహాయం జమచేయబడదు. జిల్లాలో అధికంగా మ్యాప్ లేని ఖాతాలు ఆదోని(398), క్రిష్ణగిరి(332), ఓర్వకల్(237), దేవనకొండ(223), కర్నూలు రూరల్(216), కౌతాళం (217), చిప్పగిరి(211), నందవరం(198), మంత్రాలయం(187), ఎమ్మిగనూరు(185)మండలాలలో ఉన్నాయి. రైతులు తమ బ్యాంకు ఖాతాలను ఆధార్‌తో అనుసంధానం చేసి ఎన్‌పిసిఐ కింద మ్యాప్ చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి పిఎల్ వరలక్ష్మి సూచించారు. ఈ ప్రక్రియను సమీప రైతు సేవా కేంద్రం ద్వారా లేదా ఎన్‌పిసిఐ వెబ్‌సైట్‌లోని బేస్ సౌకర్యం ద్వారా, మొబైల్ ఫోన్ ద్వారా ఇంటి నుంచే పూర్తిచేయవచ్చని తెలిపారు. ఇప్పటికీ మ్యాప్ చేయని లేదా నిష్క్రియ ఖాతాలు కలిగిన రైతులు ఈ నెల 20వ తేదీలోపు ఈ ప్రక్రియను పూర్తిచేయకపోతే ఆర్థిక లాభం అందకపోవచ్చని అధికారులు హెచ్చరించారు. అలాగే పథకానికి ఇప్పటివరకు దరఖాస్తు చేయని రైతులు కూడా 20వ తేదీలోపు కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం గడువు ప్రకటించిం దన్నారు. పథకానికి సంబంధించి ఏవైన సమస్యలుంటే సంబంధిత మండల వ్యవసాయ అధికారి లేదా రైతు సేవా కేంద్ర బాధ్యులను సంప్రదించవచ్చని తెలిపారు.

## ఉరివేసుకుని వ్యక్తి మృతి



మృతిచెందిన సునీల్ కుమార్

**ఓర్వకల్లు, మేజర్ న్యూస్ :** ఉరివేసుకుని వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్ఐ సునీల్ కుమార్ తెలిపిన వివరాల మేరకు ఉప్పలపాడు గ్రామానికి చెందిన తలారి సునీల్ కుమార్ (20)కు మద్యం తాగే అలవాటు ఉందని మద్యం తాగే విషయంలో భార్యతో మనస్పర్థలు వచ్చి భార్య పుట్టింటికి వెళ్లగా తన భార్య సంసారంకి పిలిచినా రావడం లేదని మనస్థాపంతో జీవితంపై విరక్తి చెంది చనిపోవాలనే ఉద్దేశ్యం తో ఇంట్లో ఉన్న ఫ్యాన్‌కి చీరతో ఉరి వేసుకుని చనిపోయాడని తెలిపారు. తల్లి తలారి మహాలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## వైసీపీ నుంచి టీడీపీలోకి చేరిక



టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** మంత్రాలయం మండల పరిధిలోని వగరూరు గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు 30 కుటుంబాలు టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్ర రెడ్డి నేతృత్వంలో టీడీపీలోకి చేరారు. ఈ సందర్భంగా టీడీ, సోదరులు రఘునాథ్‌రెడ్డిలు టీడీపీలో చేరిన వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం టీడీపీలో చేరిన పుల్లన్న, గోవిందు, నరసన్న, శంకరప్ప, దస్తగిరి, నాగరాజు, బోడిలింగడు, శివన్న, వీరనాగుడులు మాట్లాడుతూ, వైసీపీ ప్రభుత్వ హయాంలో తమకు న్యాయం జరగలేదన్నారు. అందుకే టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి నియోజకవర్గంలో చేసే అభివృద్ధి పనులు చూసి టీడీపీలో చేరామన్నారు. ఈ సందర్భంగా టీడీపీ ఇంచార్జీ మాట్లాడుతూ, ముఖ్యమైన వైసీపీ నేతలు సైతం ఇప్పటికీ పార్టీలు మారి టీడీపీలోకి రావడానికి బీజం పడిందన్నారు. గత ప్రభుత్వ పాలనలో కార్యకర్తలకు న్యాయం జరగకపోవడంతో పార్టీని వీడుతున్నట్లు, కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు చూసి టీడీపీలో చేరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు గోపాల్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మాధవరం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అనుమానస్పదంగా మృతి చెందినట్లు మాధవరం ఎస్.ఐ విజయ్ కుమార్ తెలిపారు. వివరాల మేరకు గ్రామానికి చెందిన గుంటయ్య రమేష్(36) అనే వ్యక్తి తమ ఇంట్లోనే అనుమానస్పదంగా మృతి చెందాడన్నారు. బుధవారం తన భార్య రోజు మాదిరిగానే కూలీ పనులకు వెళ్ళి సాయంత్రం ఇంటికి వచ్చేదన్నారు. అయితే అప్పటికీ తన భర్త కింద పడి అపస్మారక స్థితిలో ఉన్నట్లు గమనిం చారు. భార్య కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కుటుంబ సభ్యులు గమనించేలోపు వ్యక్తి మృతి చెందినట్లు తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులు మాధవరం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ వెల్లడించారు.



## డాగ్ షెల్టర్ ఏర్పాటుకు స్థల పరిశీలన



**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** సుప్రీం కోర్టు మార్గదర్శకాల ప్రకారం డాగ్ షెడ్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు నగరపాలక కమీషనర్ పి విశ్వనాథ్ తెలిపారు. గురువారం ఆయన డాగ్ షెల్టర్ ఏర్పాటుకు బస్తిపాడు గ్రామ పంచాయతీ పరిధిలోని పలు ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ జననివాస ప్రాంతాల్లో వీధి కుక్కల బెడద కుండకూడదనే సుప్రీం కోర్టు మార్గదర్శకాలను దృష్టిలో ఉంచుకుని నగర శివారులో డాగ్ షెల్టర్ ఏర్పాటుకు అనువైన స్థలాన్ని పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఎంఈఓ మనోహర్ రెడ్డి, డిఈఈ గిరిరాజ్, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉచిత బస్సులను ప్రారంభించనున్న మంత్రి భరత్

**కర్నూలు జడ్పి, మేజర్‌న్యూస్ :** మహిళా సాధికారత కోసం ప్రవేశపెట్టిన ఉచిత బస్సులను(స్త్రీ శక్తి) నేడు సాయంకాలం 4గంటలకు రాష్ట్ర పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ కర్నూలు ఆర్టీసి బస్టాండ్‌లో ప్రారంభించనున్నట్లు ఆర్ఎం శ్రీనివాసులు తెలిపారు. ముఖ్యమంత్రి రాష్ట్రంలో ఉదయం ప్రారంభించిన తర్వాత సాయంకాలం కర్నూలు జిల్లాలో మంత్రి ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి, వివిధ కార్పొరేషన్ చైర్‌పర్సన్‌లు, డైరెక్టర్లు, జిల్లా ఉన్నతాధికారులు హాజరవుతారని తెలిపారు. అనంతరం 5గంటల నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వర్తించనుంది.

## ముందస్తు శ్రీకృష్ణాష్టమి, వరలక్ష్మీ వ్రతం వేడుకలు



**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** శ్రీ కృష్ణాష్టమి, వరలక్ష్మి వ్రతం పురస్కరించుకుని ప్రిన్సిపల్ అల్తాఫ్ అధ్యక్షతన గురువారం నగరంలో మాధవ నగర్‌లోని నారాయణ పాఠశాలలో ముందస్తు సంబరాలు నిర్వహించారు. వేడుకలకు స్కూల్ ఏజిఎం అన్వర్ బాష ముఖ్యఅతిథిగా హాజరై పండుగల విశిష్టతను వివరించారు. వరలక్ష్మీ వ్రతం స్త్రీలు ఆచరించే పండుగ అని లక్ష్మీదేవి అనుగ్రహం కోరుతూ చేస్తారని వరలక్ష్మి వ్రతం ద్వారా లక్ష్మీదేవి అనుగ్రహంతో విద్యార్థులకు చదువులో మంచి ప్రతిభ, జ్ఞాపకశక్తి లభిస్తాయన్నారు. కృష్ణాష్టమి ప్రతి ఏడాది శ్రావణమాసం క్రిష్ట పక్షంలో వచ్చే అష్టమి తిథి నాడు గోకులాష్టమి వేడుకలను ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారని గుర్తు చేశారు. మహిళా ఉపాధ్యాయినీలు భక్తి శ్రద్దలతో వరలక్ష్మి వ్రతం నిర్వహించగా, చిన్నారులు శ్రీకృష్ణ, గోపికల వేషాధారణ అందరిని ఆకట్టుకున్నాయి. పోటీలలో చిన్నారులు ఉట్టి కొట్టడానికి పోటీ పడ్డారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ నాగేశ్వరి పాల్గొన్నారు.

## చిత్రలేఖనంలో దిట్ట శేఖర్

**కర్నూలు జడ్పి, మేజర్‌న్యూస్ :** స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరిం చుకుని కర్నూలు మండలం సూదిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన ప్రముఖ చిత్రకారుడు బోయ శేఖర్ అతి తక్కువ సమయం, చిన్న పేపర్‌లో కొండారెడ్డి బురుజును చిత్రీకరించారు. 3.5బై4సెం.మీలలో కొండారెడ్డి బురుజును ఐదు నిమిషాల్లో చిత్రించడం విశేషం. స్థానిక ప్రజలు, మిత్రులు, విద్యావేత్తలు ఆయనను అభినందించారు.



శేఖర్ వేసిన కొండారెడ్డి బురుజు చిత్రలేఖనం

# విదేశీ వస్తువులను బహిష్కరిద్దాం..స్వదేశీ వస్తువులను కొందాం

## – సమరయోధుల స్ఫూర్తితో విద్యార్థులు భారీ తిరంగ ర్యాలీ



జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** విదేశీ వస్తువులను బహిష్కరి ద్దాం..స్వదేశీ వస్తువులను కొందామని..నగరంలోని విద్యార్థులు భారీ ఎత్తున ర్యాలీని గురువారం నిర్వహించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగస్ఫూర్తి, సేవాభావాన్ని ప్రజలకు చేరవేయాలనే ఉద్దేశ్యంతో కర్నూలులో గురువారం అద్భుత దృశ్యం కనువిందు చేసింది. మాంటిస్సోరి విద్యాసంస్థల ఆద్వర్యంలో వెయ్యిమందికి పైగా విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని 120మీటర్ల జాతీయ జెండాని చేతబూని తిరంగ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఏ క్యాంపులోని పాఠశాల ప్రాంగణం నుంచి బుధవారం పేట, ముఖ్య రహదారుల మీదుగా కలెక్టరేట్ వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్బంగా విద్యార్థులు మహాత్మగాంధీ, భగత్‌సింగ్, సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు, సరోజిని నాయుడు తదితర స్వాతంత్ర్య సమరయోధుల వేషాధారణలో కనిపించి ప్రజలను ఆకట్టుకున్నారు. ర్యాలీ మొత్తం విదేశీ వస్తువులను బహిష్కరిద్దాం..దేశభక్తి జయహో వంటి నినాదాలతో మర్మోగింది. మార్గమద్యలో పలువురు పౌరులు విద్యార్థులకు హర్షధ్వానాలు పలుకుతూ దేశభక్తి గీతాలతో వారిని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల డైరెక్టర్ గాయని రాజశేఖర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల వల్లే మనకు నేడు స్వేచ్ఛా వాయువులు, లభించాయని ఆ వారసత్వాన్ని గౌరవించడం ప్రతి పౌరుడిగా మన బాధ్యత అని అన్నారు. అనంతరం కలెక్టరేట్ వద్ద ఉన్న మహాత్మగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న దృశ్యం

# 14 గ్రామాలకు రోడ్డు సౌకర్యం

## 77 సంవత్సరాల తర్వాత రోడ్లు రావడంతో గ్రామస్థుల హర్షం

**కర్నూలు, మేజర్ న్యూస్ :** ప్రతి గ్రామంలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. కర్నూలు జిల్లాలో 77 సంవత్సరాల నుండి రహదారి సౌకర్యం లేని 14 గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించినట్లు కలెక్టర్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సంబంధిత గ్రామాల ప్రజలు, పంచాయతీ రాజ్ శాఖ ఇంజనీర్లు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పల్లె పండుగ కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామంలో కనీస మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా రోడ్లు లేని గ్రామాలకు రోడ్లు వేయించాలన్న ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లాలో రూ.120 కోట్లతో గ్రామాల్లో అంతర్గత రోడ్లు, కాలువలు, అప్రోచ్ రోడ్ల నిర్మాణాలను చేపట్టామన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో రోడ్డు లేని గ్రామాలు ఎన్ని ఉన్నాయి అని సర్వే నిర్వహించామని కలెక్టర్ తెలిపారు. గత 77 ఏళ్లుగా రోడ్డు సౌకర్యం లేని గ్రామాలు 27 ఉన్నట్లు సర్వే లో తేలిందన్నారు. అదే విధంగా ఎంపీ, ఎమ్మెల్యే లు కూడా ఈ అంశాన్ని తన దృష్టికి తీసుకు వచ్చారన్నారు. ఇందులో 14 గ్రామాలకు మొదటి విడతలో రోడ్లు వేశామన్నారు. ఆలూరు మండలం మొలగవల్లి కొట్టాల, ఆస్పరి మండలం చెన్నంపల్లి, అట్టేకల్, గోనెగండ్ల మండలం గుళ్ళమొరుసు, కర్నూలు మండలం బావాపురం, కోడుమూరు మండలం బైనాదొడ్డి, పత్తికొండ మండలం కురువులదొడ్డి, దేవకుంట, తుగ్గలి మండలం హుస్సేనాపురం, గూడూరు మండలం పొన్నెకల్, వెల్దుర్తి మండలం చిన్నకొలుములపల్లి, హొళగుంద మండలం హెన్నూర్ కొట్టాల, నెరణికి, కడ్లమాగి గ్రామాల్లో రూ.18 కోట్లతో 20 కిలోమీటర్ల మేరకు రోడ్లు వేశామని కలెక్టర్ తెలిపారు. ఇందులో ఇప్పటివరకు 10 గ్రామాల్లో రోడ్ల నిర్మాణం పనులు పూర్తయిందని, మిగిలిన 4 గ్రామాల్లో పురోగతిలో ఉన్నాయని, వాటిని కూడా త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.. మిగిలిన 13 గ్రామాల్లో కూడా ఫేజ్ 2 కింద రోడ్ల నిర్మాణం చేస్తామని కలెక్టర్ తెలిపారు. గత ఏడాది పల్లె పండుగ కార్యక్రమంలో 100 శాతం రోడ్ల పనులు పూర్తి చేసి కర్నూలు జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో ఈ ఏడాది 8 వేల 500 ఫాం పాండ్ లను నిర్మిస్తున్నామని, రైతులు తమ పొలాల్లో 3 లేదా 5 సెంట్లలో ఫామ్ పాండ్ లు ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు..వీటి ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసుకుని, పంటలు సాగు చేసుకోవడానికి వీలుగా ఉంటుందన్నారు. అదే విధంగా మూగ జీవాల కొరకు 400 నీటి తొట్టెలను కూడా ఏర్పాటు చేశామని, పశువుల కొరకు గోకులంలను కూడా నిర్మించామని వీటన్నిటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. 14 గ్రామాల నుండి హాజరైన ప్రజలలో కొంతమంది ఎంజిఎన్‌ఆర్‌ఈజిఎస్ కింద లేని రోడ్లు, బోర్ వెల్స్, శ్మశాన వాటికలు లాంటివి ఏర్పాటు చేయాలని తన దృష్టికి తీసుకొని వచ్చారని, సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి ఏర్పాటుకు కూడ తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.



**కృతజ్ఞతలు తెలిపిన 14 గ్రామాల ప్రజలు :** గూడూరు మండలం పొన్నెకల్ గ్రామస్థుడు జ్ఞాన దేవర రెడ్డి, కోడుమూరు మండలం బైనాదొడ్డి గ్రామస్థుడు రవి, హొళగుంద మండలం హెన్నూర్ కొట్టాల గ్రామస్తులైన ప్రసాద్, రాజా, కర్నూలు మండలం బావాపురం గ్రామస్తులైన కన్నయ్య, డానియల్ లు, గోనెగండ్ల మండలం గుళ్ళమొరుసు గ్రామస్థుడు శ్రీనివాసులు, పత్తికొండ మండలం కురువులదొడ్డి గ్రామస్థుడు రవి కుమార్, పత్తికొండ మండలం దేవకుంట గ్రామస్థుడు రంగస్వామి, తుగ్గలి మండలం హుస్సేనాపురం గ్రామస్థుడు సుల్తాన్ లు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చినప్పటినుండి ఇప్పటివరకు వారి గ్రామాలకు రోడ్డు లేదని, తాము చదువుకునే రోజులలో సైకిల్ లో వెళ్లాల్సి వచ్చేదని, రోడ్లు సరిగా లేవని ఆటోలు కూడా వచ్చేవి కాదని, గర్భవతులను, ఆరోగ్యం సరిగా లేని వాళ్ళను ఆస్పత్రికి తీసుకెళ్లడం చాలా కష్టంగా ఉండేదని, రైతులు పండించిన పంటను మార్కెట్ యార్డులు, ఇతర ప్రదేశాలకు తీసుకు వెళ్లేందుకు చాలా కష్టపడే వాళ్ళం అని తెలిపారు. ఇక పై ఇలాంటి ఇబ్బందులు పడాల్సిన అవసరం ఉండదని, రోడ్డు సదుపాయం కల్పించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని గ్రామాల ప్రజలు అన్నారు.అనంతరం 14 గ్రామాల ప్రజలు జిల్లా కలెక్టర్‌ను ఘనంగా సన్మానించారు.

# ఆల్ ఇండియా కోటాలో అడ్మిషన్లు ప్రారంభం

**కర్నూలు వైద్యం, మేజర్‌న్యూస్ :** కర్నూలు మెడికల్ కాలేజీ నందు ప్రథమ సంవత్సరం ఎంబిబిఎస్ అడ్మిషన్లు 2025-26 ఆల్‌ఇండియా కోటా కింద గురువారం ప్రారంభమైనట్లు మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టి నరసమ్మ తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కర్నూలు మెడికల్ కాలేజీకి 37సీట్లు కేటాయించారని ఏడుమంది విద్యార్థులు అడ్మిషన్ తీసుకున్నారని తెలిపారు. ఈ కోటాలో ఈ నెల 22వ తేది వరకు అడ్మిషన్ పొందవచ్చన్నారు.




అడ్మిషన్లు చూపుతున్న ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టి నరసమ్మ

# శ్రీ కామేశ్వరీ అమ్మవారికి నెమలిపింఛెముల అలంకరణ

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది పుణ్య క్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి అమ్మవారికి రేపు నెమలిపింఛెములతో అలంకరణ చేస్తున్నట్లు ఈవో శ్రీనివాసరెడ్డి గురువారం తెలిపారు. శ్రావణ మాసం నాల్గవ శుక్రవారాన్ని పురస్కరించుకొని ప్రత్యేక అలంకారాలలో భాగంగా అమ్మవారికి సుమారు 1500 నెమలి పింఛెములతో ప్రత్యేక అలంకారం చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నడూ లేని విధంగా మొట్టమొదటి సారిగా ఈ నెమలి పింఛెములతో అలంకారం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. తమిళనాడులోని అంబూరు గ్రామం నుంచి వచ్చి ఈ అలంకారానికి సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.



# ఐపిఎస్ అధికారి డా.జివి సందీప్ చక్రవర్తికి పోలీస్ మెడల్ రావడం గర్వకారణం

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** కర్నూలు నగరానికి చెందిన 2014బ్యాచ్ ఐపిఎస్ అధికారి డా.జివి సందీప్ చక్రవర్తి 6వ రాష్ట్రపతి పోలీస్ మెడల్ ఫర్ గ్యాలెంట్రీ(పిఎంజి) అందుకున్నారు. ఈ విషయాన్ని రాష్ట్రపతి కార్యాలయం నేడు ప్రకటించింది. ఆగస్టు 15, 2025న న్యూఢిల్లీలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ జాతీయ వేడుకల సందర్భంగా ఆయన ఈ మెడల్‌ను స్వీకరించనున్నారు. ఈ ప్రతిష్టాత్మక అవార్డు ఆయన ధైర్యం, సాహసం, కాశ్మీర్‌లో అనేక ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్లలో చురుకైన పాత్ర పోషించడాన్ని గుర్తించి ప్రధానం చేశారు. కర్నూలులో పుట్టి పెరిగిన డా.జవి సందీప్ చక్రవర్తి డా.జివి రామగోపాల్ రావు(రిటైర్డ్ ఆర్ఎంఓ, ప్రస్తుత జనరల్ హాస్పిటల్, కర్నూలు), పిసి రంగమ్మ (రిటైర్డ్ హెల్త్ డిపార్ట్‌మెంట్ అధికారి)ల యొక్క కుమారుడు. ఆయన కర్నూలులోని మాంటెస్సోరి పబ్లిక్ స్కూల్‌లో విద్యను పూర్తి చేసి, కెఎంసి నుండి వైద్య విద్య పూర్తి చేశారు. అనంతరం 2014లో భారత పోలీసు సేవ (ఐపిఎస్) లో చేరారు. ప్రస్తుతం సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్(ఎస్ఎస్‌పి) శ్రీనగర్‌గా పనిచేస్తు న్న ఆయన గతంలో జమ్మూ, కాశ్మీర్‌లో అనేక కీలక పదవులు నిర్వహించారు. డా.జివి చక్రవర్తి విజయం తెలుగు ప్రజలకు గర్వకారణం మాత్రమే కాకుండా రాష్ట్ర యువతకు ఒక ప్రేరణగా నిలుస్తుంది.




# భక్తీ శ్రద్ధలతో ఆలయంలో విగ్రహాల ప్రతిష్ఠ

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** కోవెలకుంట్ల మండలంలోని చౌదరదిన్న గ్రామంలో జీర్ణోద్ధరణ గావించిన విశ్వేశ్వర, ఆంజనేయ, జనార్ధన స్వామి ఆలయాల్లో విగ్రహాల ప్రతిష్ట మహోత్సవాలు గత 3 రోజుల నుంచి కొనసాగుతున్నాయి. గురువారం 3వ రోజు దేవాలయంలో యంత్ర విగ్రహ హోమం రోజా ప్రతిష్ట, అవాధిత దేవతా హోమం, ప్రాణ ప్రతిష్ట, జలాధిహోమం, పూర్ణాహుతి హోమం, తదితర పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి సతీమణి బిసి ఇందిరమ్మ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే వైసీపీ బనగానపల్లె నియోజకవర్గ ఇన్‌చార్జ్ కాటసాని రామి రెడ్డి కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూడు రోజులుగా ప్రతిష్ట కార్యక్రమాలను గ్రామస్తులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. గ్రామ సర్పంచు మధుసుధన్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు.



ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల పరేడ్ రిహార్సల్స్ పరిశీలన






**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల పరేడ్ రిహార్సల్స్‌ను ఏఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ గురువారం పరిశీలించారు. శుక్రవారం జరగబోయే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా కట్టుదిట్టమైన గట్టి భద్రత ఏర్పాట్లు చేశామని ఏఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని పేరడ్ మైదానంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల పరేడ్ రిహార్సల్స్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్‌పాటిల్ ఆదేశాల మేరకు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల పరేడ్ రిహార్సల్స్‌కు ఏఆర్ అడిషనల్ ఎస్పీ హాజరై పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ప్రముఖులు హాజరవుతున్న సందర్బంగా ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు. శాంతిభద్రతల దృష్ట్యా పోలీసు నిఘాను పటిష్టం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ భాస్కర్ రావు, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, సివిల్, ఏఆర్ పోలీస్, హోంగార్డ్‌లు, సీనియర్ సిటిజన్స్, ఎన్‌సిసి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన గూడెంలో చిన్నారి పై చిరుత దాడి

- తండ్రి అరుపులతో చెట్ల పొదల్లో వదిలేసిన వైనం
- చిన్నారి తల, పొట్టకు గాయాలు

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైలానికి 10 కిలోమీటర్ల దూరంలో గల చిన్నారుట్ల గిరిజన గూడెంలో బుధ వారం రాత్రి 10.40 గంటలకు చిన్నారి కుడుముల అంజమ్మపై చిరుతపులి దాడి చేసింది. ఇంటి బయట తండ్రితో పాటు నిద్రిస్తున్న చిన్నారిని చిరుత ఎత్తుకెళ్తుండగా తండ్రి అంజయ్య గమనించి గట్టిగా అరుచుకుంటూ చిరుతను వెంబడించారు. దీంతో నూట కరిచిన చిన్నారిని ఆ చిరుత చెట్ల పొదల్లో వదిలేసి పారిపోయినట్లు బంధువులు తెలిపారు. చిన్నారి తల,పొట్ట భాగాన గాయాలు కావడంతో సున్నిపెంట ప్రభుత్వ వైద్య శాలలో చికిత్స చేయించామన్నారు. మెరుగైన వైద్యం కోసం ఉన్నత వైద్యశాలకు తరలిస్తామన్నారు.

**గూడెంలో కరెంటు లేకనే చిన్నారిపై చిరుత దాడి :చెంచు గిరిజనులు :** శ్రీశైలం-దోర్నాల మార్గమధ్యంలోని చిన్నారుట్ల గూడెం చెంచు గిరిజనులు గురువారం మధ్యాహ్నం పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. గూడెంలో కరెంటు వసతి లేకపోవడంతోనే రాత్రి చిరుతపులి చిన్నారిపై దాడి చేసిందన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే గూడెంలో కరెంటు వసతి కల్పించాలన్నారు. చెంచులు రోడ్డుపై ఆందోళన చేపట్టడంతో భారీ సంఖ్యలో వాహనాలు ఘాట్ రోడ్డులో నిలిచిపోయాయి. సమాచారం తెలుసుకున్న దోర్నాల పోలీసులు, అటవీ శాఖ అధికారులు ఘటనా స్థలానికి చేరుకొని వారితో మాట్లాడారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అలాగే చిన్నారికి అన్ని విధాలుగా వైద్య సదుపాయం కల్పిస్తామన్నారు. దీంతో చెంచులు ఆందోళనను విరమించారు.

**చిరుత కదలికలపై నిఘా :** చిన్నారుట్ల గూడెంలో చిరుత పులి సంచరించి చిన్నారిపై దాడి చేసిన ఘటనపై అటవీ శాఖ మార్కాపురం సందీప్ కృపాకర్ స్పందించారు. గూడానికి చేరుకొని గిరిజనుల సమస్యలు విని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. చిన్నారికి అన్ని విధాల వైద్య సదుపాయాలు కల్పిస్తామని,చిరుత పులి కదలికలపై కెమెరా ట్రాప్స్ ద్వారా నిఘా ఏర్పాటు చేస్తామన్నారు.

**విద్యుత్ సౌకర్యం కల్పించి చెంచుల ప్రాణాలు కాపాడాలి : ఆశీర్వాదం :** చిన్నారుట్ల గిరిజన గూడెంలో విద్యుత్ సౌకర్యం కల్పించాలని కొమరం భీమ్ ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు వై. ఆశీర్వాదం డిమాండ్ చేశారు. చిన్నారి అంజమ్మపై చిరుత పులి దాడి చేసిన ఘటన సమాచారం తెలుసుకున్న ఆయన గూడా అన్ని సందర్శించి గిరిజనులతో మాట్లాడారు. గూడెంలో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.



చిరుత దాడిలో గాయపడిన చిన్నారి అంజమ్మ



రోడ్డెక్కిన గిరిజనులు

# జాబ్‌మేళాకు విశేష స్పందన



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** నగరంలోని డాక్టర్స్ కాలనీలో బాలురు ప్రభుత్వ కళాశాలలో గురువారం నిర్వహించిన జాబ్‌మేళాకు విశేష స్పందన లభించిందని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి అన్నారు. ఏపి స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆద్వర్యంలో నిరుద్యోగ యువతీ, యువకులకు పలు కంపెనీల ద్వారా మెగా జాబ్‌మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశభక్తిని ప్రతిభింబించే హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ప్రతి భారతీయుడి గుండెల్లో దేశభక్తిని నింపుతుందన్నారు. మూడుసార్లు జాబ్‌మేళా నిర్వహించడంపై పాణ్యం యువతీ, యువకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి దీప్తి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, నిరుద్యోగ యువతీ, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# సుఖీభవ గొప్ప ఆరంభం



**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** రైతును రాజును చెయ్యాలన్న సంకల్పంతోనే కూటమి పాలన రాష్ట్రంలో మందుకు పోతుందని అందుకే ఎన్నికల్లో ఇచ్చిన రైతు హామీ అన్నదాత సుఖీభవ అనే కార్యక్రమంలో రైతుల సంబరం చూడాలనే సంకల్పంతో ఇచ్చిన మాట ప్రకారం ఏడాదికి 20 వేల రూపాయలు అందించే బృహత్తర కార్యక్రమంలో అన్నదాతలకు పెట్టుబడి సహాయం అందించిన ఘణత మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తో పాటు డిసిఎం పవన్‌కళ్యాణ్,ప్రదాని నరేంద్ర మోడికి దక్కుతుందని ఎమ్మెల్యే బివి జయనాగేశ్వరరెడ్డి సేర్కొన్నారు. గురువారం రైతు సంబరాలు క్యాక్రమాన్ని ఎమ్మిగనూరు నియోజకవర్గంలో పెద్దెత్తున చేపట్టారు. నందవరం మండల కన్వీనర్ కాశీంవలి అద్యక్షతన ముగతి గ్రామం నుండి జాతీయ రహదారి 167పై పెద్దెత్తున ట్రాక్టర్ ర్యాలి చేపట్టారు. నాగదిన్నె టిడిపి యువ నాయకులు బలిజ కిషోర్, మాజీ సర్పంచ్ డాక్టర్ ఈరన్నలు గజమాలతో సత్కరించారు. అనంతరం అక్కడి నుండి 4 కీ.మీ ఎమ్మిగనూరు సోమప్ప కూడలి వరకు ఈ ర్యాలి కనుల పండుగగా నిర్వహించారు. అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిసిఎం పవన్‌కళ్యాణ్ ,మంత్రి నారాలోకేష్ చిత్రపటాలకు గోదుమలతో అభిషేకం చేశారు అనంతరం బివి మాట్లాడుతూ రైతలు సంక్షేమం , కష్టాలను తీర్చే ఏకైక పాలన చంద్రబాబుతోనే సాధ్యం అవుతుందన్నారు. గత పాలకు రైతులను నిర్లక్ష్యం చేసిన పాపానికి రైతులు కోలుకునేందుకు ఏళ్లు పట్టేపరిస్థితులు తీసుకొచ్చారన్నారు. రైతులకోసం మార్కెట్ ఉత్పత్తు ల అమ్మకాలను నేరుగా అమ్ముకునే విధానాలకు త్వరలో కూటమి ప్రభుత్వ నాంది పలుకుకుతుందన్నారు.

అన్నదాతకు సహకారం అందించండి..

★ పిఏసిఎస్ పాలకవర్గం ప్రమాణస్వీకారంలో బివి అన్నదాతలకు సంపూర్ణ సహకారం అందించేందుకు నూతనంగా నియమించబడ్డ త్రిమెన్ కమిటి పాలకవర్గం కృషి చెయ్యాలని ఎమ్మెల్యే బివి జయనాగేశ్వరరెడ్డి పిఏసిఎస్ కమిటికి సూచించారు.



గజమాల వేసి సత్కరిస్తున్న టిడిపి నాయకులు

ఎమ్మిగనూరు మండల పిఎసిఎస నూలన కమిటి ప్రమాణ స్వీకారంలో ఆయన పాల్గొన్నారు. పాలక మండలికి నియమించిన అధ్యక్షులు దూదేకుల గౌస్‌సీరా, సభ్యులు ఆరెకంటి దేవదాస్, జనసైనికులు సభ్యులు కరణం రవికుమార్ లను ఆయన ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందరర్భంగా బివి మాట్లాడుతూ సహకార సంఘాలను పతిస్టం చేసి రైతులను రుణాలు, ఎరువులు అందించడంతో సంపూర్ణ సహకారం కూలమి పాలనలో అందుతుందన్నారు. రాష్ట్ర ప్రజలను విస్మరించిన వైకాపా ఇక అధికారంలోకి రావడం కల్ల అన్నారు. టిడిపి, బాజాపా, జనసేన ముఖ్యానా యకులు పాల్గొన్నారు.

# మోడీని ఎదురించగల వ్యక్తి రాహుల్‌గాంధీ

**:- మాజీ ఎమ్మెల్సీ సుధాకర్ బాబు**




మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ సుధాకర్ బాబు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** దేశంలో జరుగుతున్న అన్యాయాలను, అక్రమాలను, మోడీని ఎదురించ గల శక్తి కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్‌గాంధీకే ఉందని మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు అన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి జాతీయ యువ నాయకుడు రాహుల్‌గాంధీపై విమర్శలు చేసే ముందు గతాన్ని గుర్తు చేసుకోవాలన్నారు. ఏడాదిన్నర అవుతున్నా మోడీ గురించి మాట్లాడడానికి ధైర్యం చేయని నీవు రాహుల్ గాంధీ గురించి మాట్లాడుతావా అని ఎద్దేవ చేశారు. రాహుల్‌గాంధీ మోడీ అవినీతి బండారాన్ని బయటపెట్టి దేశ ప్రజల పక్షాన నిలబడుతుంటే నువ్వు మాత్రం మోడీ గురించి మాట్లాడలేక రాహుల్‌గాంధీపై విమర్శలు చేయడం తగదన్నారు. కూటమి నాయకులే ఈవిఎంల వల్ల గెలిచామని చెప్పుకుంటున్నారని అయినా జగన్‌కు వారిని ఎదురించే సత్తా లేదని, మోడీని వ్యతిరేకిస్తే మరుసటి రోజే జైలులో ఉంటాననే భయంతో ఉన్నాడన్నారు. ఈ కార్యక్రమంలో అనంతరత్నం మాదిగ, సయ్యద్ ఖాద్రీ పాషా, బజారన్న, బతుకన్న, ఖాజాహుస్సేన్, షేక్ మాలిక్, సాంబశివుడు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ లెటర్ ఫోర్జరీ చేసిన వ్యక్తి పై కేసు నమోదు

**- ఏఎస్పీ మందా జావళి ఆల్ఫోన్స్**



ఏఎస్పీ మందా జావళి ఆల్ఫోన్స్

నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ : నంద్యాల ఎంపీ డా.బైరెడ్డి శబరి తిరుమల తిరుపతి దేవస్థానానికి ప్రత్యేక దర్శనం లెటర్ పాడ్ నకిలీని తయారు చేసిన వ్యక్తి పై కేసు నమోదు చేసినట్లు నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ మందా జావళి ఆల్ఫోన్స్ తెలిపారు. నంద్యాల 1వ పట్టణ పోలీసు స్టేషన్‌లో గురువారం తెలుగుపేటకు చెందిన బైరెడ్డి దినేష్ కుమార్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. వెలుగోడు మండలం గుంతకందాల గ్రామానికి చెందిన ఇరగబోయిన వెంకటేశ్వర్లు ఎంపీ సంతకం పోర్జరీ చేసి ఎంపీ పేరుపై తిరుమల తిరుపతి ప్రత్యేక దర్శనం లెటర్ పాడ్ నకిలీ తయారు చేసి నెల్లూరు జిల్లా కొవ్వూరు ప్రాంతానికి చెందిన జగదీష్ అనే వ్యక్తి నుంచి రూ. 1500లు వసూలు చేశాడు. టిటిడి ఆలయ పిఆర్ఓ ద్వారా అందిన సమాచారం మేరకు నంద్యాల పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# వైఎస్సార్సీపీ పార్టీకి చెంప పెట్టు

**- బద్దలైన జగన్ కోట- టీడీపీ గెలుపుపట్ల హర్షం**

**- రాష్ట్ర కురువ కార్పొరేషన్ ఛైర్మెన్**



**ఆదోని, మేజర్ న్యూస్ :** గత 40 సంవత్సరాలుగా ఎన్నికలు జరగనివ్వకుండా ఏకగ్రీవంగా గెలుస్తున్న వైసీపీ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పారని, వైఎస్సార్సిపికి చెంప పెట్టు అని కురువ కార్పొరేషన్ ఛైర్మన్ దేవేంద్రప్ప పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ, మాజీ సీఎం జగన్ కోట బద్దలైందన్నారు. పులివెందులలో జరిగిన జెడ్పిటీసీ ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు పాలన చూసి పులివెందుల ప్రజానీకం తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను ప్రజలు స్వచ్ఛందంగా ఓటేసి భారీ మెజార్టీతో గెలుపొందడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# మంత్రి బి.సిని కలిసిన నంద్యాల స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి



మంత్రి బి.సికి పూల మొక్కను అందజేస్తున్న దృశ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్:** బనగానపల్లె మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డిని నంద్యాల స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి కలిశారు. ఇటీవల నంద్యాల స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పిగా బాద్యతలు స్వీకరించిన నేపథ్యంలో మర్యాదపూర్వకంగా వారిని కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలకు రక్షణ కల్పించాలని మంత్రి బి.సి తెలిపారు.

# వసుధా ఫౌండేషన్ సేవలను కొనియాడిన బి.సి ఇందిరమ్మ



చెక్కులు పంపిణీ చేస్తున్న దృశ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలోని పేద ప్రజలకు వసుధా ఫౌండేషన్ ద్వార సేవలు అందించడం చాలా అద్భుతమని బనగానపల్లె నియోజకవర్గంలో పార్టీలకతీతంగా వసుధా ఫౌండేషన్ ద్వార అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటి విశ్రాంతి తీసుకుంటున్న రోగులను గుర్తించి వసుధా ఫౌండేషన్ నగదును అందించడం హర్షించదగ్గ విషయమని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి సతీమణి బి.సి ఇందిరమ్మ అన్నారు. మంగళవారంనాడు వసుధా ఫౌండేషన్ అద్యక్షులు మంతెన వెంకటరామరాజు సౌజన్యంతో వచ్చిన చెక్కులను నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగాల అద్యక్షుడు శీనయ్య ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. 8మందికిగాను 45వేల రూపాయలు విలువ చేసే చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రంలో టీచర్ నాగరాజు, కొవెలకుంట్ల ఆర్యవైశ్య సంఘం యువజన అద్యక్షులు కర్నాటి అభిలాష్ , ముడియం సూర్యవర్ధన్ రెడ్డి, ఖాదర్, పవన్ కుమార్ రెడ్డి, మదన్ భూపాల్ రెడ్డి, సాదుల శివశంకర్ రెడ్డి, గోకులదిన్నె మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆళ్లగడ్డలో అన్నదాత సుఖీభవ విజయోత్సవ ర్యాలీ

**ర్యాలీ చేపట్టిన.. రైతన్నలు..ర్యాలీలో పాల్గొని ట్రాక్టర్ నడిపిన ఎమ్మెల్యే**
**అర్హులైన ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ పథకం దక్కిందన్న ఎమ్మెల్యే**
**ఆ ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కిందన్న ఎమ్మెల్యే అఖిలప్రియ**



**ఆళ్లగడ్డ,మేజర్ న్యూస్:** ఆళ్లగడ్డ లోని మార్కెట్ యార్డులో గురువారం సాయంత్రం అన్నదాత సుఖీభవ విజయోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె రైతులు నిర్వహించిన భారీ ర్యాలీలో ట్రాక్టర్ ఎక్కి నడుపుతూ టీడీపీ కార్యకర్తలు ,రైతులలో ఉత్తేజం నింపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ..రైతులకు ఏవైతే హామీలు ఇచ్చామో వాటన్నిటినీ చిత్తశుద్ధితో కూటమి ప్రభుత్వం నెరవేరుస్తున్నట్లు తెలిపారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చెప్పిన సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రతి రైతుకు ఏడాదికి 20వేల రూపాయలు అకౌంట్ లో వేస్తానని చెప్పిన మాట ప్రకారం మొదటి విడుత 7000 రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. రాయలసీమలోని తెలుగుగంగ , కెనాల్ ఆయకట్టు ఎక్కువ ఉన్న నియోజకవర్గం మన ఆళ్లగడ్డ నియోజకవర్గం అని ఆయకట్టు కింద ఉన్న రైతులకు ప్రతి రైతుకు చివరి ఆయకట్టు వరకు నీరు అందిస్తామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ భరోసా ఇచ్చారు. గత ప్రభుత్వంలో సాగునీటి సలహాదారులుగా ఉన్న ప్రభాకర్ రెడ్డి, కొడుకు ఆళ్లగడ్డ నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఉండి రైతులకు ఏం న్యాయం చేయలేకపోయారని విమర్శించారు. మనం అధికారంలో లేకపోయిన కూడా రైతుల కోసం పోరాడి రైతు పక్షాన నిలబడి రైతులకు చివరి ఆయకట్టు వరకు నీరు అందేలాగా కృషి చేశామని అది తెలుగుదేశం పార్టీ కి, భూమా కుటుంబానికి రైతుల పైన ప్రేమ అని తెలిపారు.రైతులకు ఎటువంటి సమస్య వచ్చిన తెలుగుదేశం పార్టీ భూమా కుటుంబం ఎప్పుడు అండగా నిలుస్తుందని రైతులందరికి ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ హుస్సేన్ భాష, టిడిపి మండల కన్వీనర్ శీలం హరికుమార్ రెడ్డి, సిద్ధి సత్యం, గూడూరు సంజీవరాయుడు, అంజి తదితరులు పాల్గొన్నారు.

# ఎలా నడవాలి దేవుడా..?

**గోనెగండ్ల శివారు ప్రాంతాలలో రోడ్లు దుస్థితి దారుణం**
**రాకపోకలకు ఇబ్బందిపడుతున్న కాలనీ వాసులు**



చాకలివీదిలోని రోడ్డు దుస్థితి, ఉప్పరివీధిరోడ్డు దుస్థితి

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన గోనెగండ్లలో చిన్నపాటి వర్షం కురిసిందంటే చాలు శివార్లు ప్రాంతాలలోని కాలనీల రహదారులు చిత్తడి చిత్తడి గా మారిపోతాయి. దీంతో ఆ కాలనీ వాసులకు రాకపోకలకు ఇబ్బంది గా మారిపోతుంది. అడుగుతీసు అడుగు వేయడానికి కూడా ఇబ్బందే. గ్రామా శివారు ప్రాంతాలైన చాకలివీది, దొనబండవీది, ఉప్పరవీది, గంజహల్లి రోడ్డు న నుంచి కేజీబీవీ పాఠశాలకు వెళ్లే రహదారులు చిత్తడిగా మారిపోతున్నాయి. సీసీ రోడ్డు లేక పోవటం అలాగే డ్రైనేజి వ్యవస్థ లేక పోవటంతో వర్షంపునీరు మురుగునీరు అంతా కలసి పోయి రోడ్డు చిత్తడి గా మారిపోతుంది. ఈకాలనీల రోడ్లు అన్ని మట్టిరోడ్లు కావడం వల్ల వర్షం కురిసిందంటే రహదారి మొత్తం బురద గా మారిపోతుంది. గుంతలు ఏర్పడుత ఉన్నాయి. వర్షం వచ్చినప్పుడల్లా నీరు చేరి గుంతలు మరింత పెద్దవిగా మారిపోతున్నాయి. ఇప్పటికైన అధికారులు స్పందించి ఈ కాలనీలకు సీసీరోడ్డు, డ్రైనేజి ఏర్పాటు చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

# మద్దిగుండం చెరువును పర్యవేక్షించిన ఎమ్మెల్యే గిత్త

**రైతులకు నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకుంటాం..ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా**



గండి పడిన ప్రాంతాన్ని పరిశీలించినఎమ్మెల్యే గిత్త

**మిడుతూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని జలకనూరు మద్దిగుండం చెఱువుకు గండి పడిన ప్రాంతాన్ని పరిశీలించి ఆ ప్రాంతంలోని రైతులకు నష్టపరిహారం చెల్లించే విధంగా మరియు గండికి అయ్యే ఖర్చును అధికారులతో తెలుసుకొని 40 లక్షల రూపాయలు పూడ్చడానికి కలెక్టర్ కు నివేదిక పంపించామని త్వరలోనే పూర్తి చేసి ఆయకట్టురైతులకు నీరు అందిస్తామని హామీ ఇచ్చారు. గత వైసిపి పాలకులు చెరువులో ఉన్న మట్టిని ,డెడ్ స్టోరేజ్ లోవున్న నీరు ను ఉంచకుండా పూర్తిగా , గండి వద్దమట్టి కూడాతవ్వేసి గండి పడడానికి వై సీ పీ నాయ కులు లే కారకులని ఆయన విమర్శలు గుప్పించారు. రైతులకు నష్టపరిహారం త్వరలోనే అందజేస్తామని దీని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నాలుగు గ్రామాల రైతులను ఆదుకుంటా మని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలోమండల టిడిపి కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి, పలుచాని మహేశ్వర్ రెడ్డి, మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి వంగాల శివరామిరెడ్డి జలకనూరు గ్రామ రైతులు, ప్రజలు,సంబంధిత నీటి పారుదల శాఖ. డి ఈ బసవరాజు ఏఈలు శివ , మస్తాన్ వలి తదితరఅధికారులు తాహసిల్దార్ శ్రీనివాసులు, సిఐ సుబ్రహ్మణ్యం, ఎస్సై ఓబులేష్, పోలీస్ సిబ్బంది రెవిన్యూ సిబ్బంది గ్రామ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కొండారెడ్డి బురుజుకు

# వెలుగుల శోభ

**కర్నూలు స్పోర్ట్స్ మేజర్ న్యూస్ :** 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కర్నూలులోని చారిత్రాత్మక కట్టడమైన కొండారెడ్డి బురుజుఆకర్షణీయంగా ముస్తాబైంది.జాతీయ పతాక రంగులతో ఎలక్ట్రిక్ లైటింగ్ వెలుగులు రాత్రివేళ అబ్బురపరుస్తున్నాయి. ప్రత్యేక శోభ సంత రించుకోవడంతో సందర్శకులుఅధిక సంఖ్యలో వచ్చి వీక్షిస్తున్నారు. వెలుగుల వెలుతురులో సెల్ఫీలు దిగేందుకు సందర్శకులు సైతం పిల్లలతో అధిక సంఖ్యలో వస్తున్నారు.



## జిల్లాస్థాయి తైక్వాండో పోటీలలో ఎల్ కె ఆర్ గ్లోబల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :**ఈనెల 13 వ తేదీ బుధవారం రోజున కర్నూలు తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడిన 5వ థైక్వాండో ఛాంపియన్షిప్ పోటీల్లో ఎల్ కె ఆర్ గ్లోబల్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 10 బంగారు పతకాలు, 7 వెండి పతకాలు,4 కాంస్య పతకాలు మరియు ప్రమాణ పత్రాలు గెలుచుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కోటినాగేశ్వరావు విద్యార్థులను అభినందించారు. అదేవిధంగా తైక్వాండో కోచ్ ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడానికి సహకరించినటువంటి యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలలో ఆకస్మిక తనిఖీ



**వెల్దుర్తి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణములోని శ్రీశ్రీ సాయి కృష్ణ ఫర్టిలైజర్స్, శ్రీ శ్రీనివాస ఆగ్రో ఏజెన్సీస్, రేణుకా మాతా ఆగ్రో ఏజెన్సీ వెంకటేశ్వర ఫర్టిలైజర్స్ దుకాణములలోని రిజిస్టర్లను, స్టాకు బోర్డులను, లైసెన్స్‌లను, అనుమతి పత్రాలను, గోడౌన్‌లలో ఉన్న ఎరువులు మరియు పురుగు మందుల నిల్వలను డాక్టర్ శ్రీమతి కే చౌడేశ్వరి ఎస్పీ రీజినల్ విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ వారి ఆదేశాల మేరకు విజిలెన్స్ సిఐ ఎన్ఫోర్స్మెంట్ కే పవన్ కిషోర్ వ్యవసాయ శాఖ అధికారి విజిలెన్స్ ఇన్ఫోర్మెంట్ అధికారి ఎస్ విశ్వనాథ్ వ్యవసాయ శాఖ అధికారి అక్బర్ బాషా గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పై షాపులలో యూరియా మరియు డి ఏ పి ఎరువులను ఎమ్మార్పీ రేటు కంటే అధిక ధరలకు విక్రాయి ంచినందుకుగాను 390 బస్తాల ఎరువులు రూ: 3,74,407-00 అమ్మకాలను నిలుపుదల చేస్తూ నిత్య అవసరాల చట్టం 1955- 6 (ఏ) కేస్ నమోదు చేస్తూ ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు.

## దరఖాస్తుల పరిష్కారంలో నిర్లక్ష్యం వీడాలి..-తహశీల్దార్ వెంకటలక్ష్మీ

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** ప్రజా దరఖాస్తుల పరిష్కారంలో నిర్లక్ష్యం విడాలని రెవెన్యూ సిబ్బందికి సూచించారు. గురువారం మండల తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించి,ఈసందర్భంగా తహశీల్దార్ వెంకటలక్ష్మి మాట్లాడుతూ ప్రజలు సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ అధికారులకు ధరకస్తూచేసున్న దరఖాస్తులను పరిష్కారించడంలో ఆలసత్వం చూపిస్తున్నారని,ఇప్పటికైనా రెవెన్యూ పరిధిలోని దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలనీ రెవెన్యూ సిబ్బందికి ఆదేశించారు. సమస్యలతో వచ్చిన ప్రజలకు,రైతుల పట్ల నిర్లక్ష్యం వీడి వారికీ అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ వెంకటలక్ష్మి.డిప్యూటీ తహశీల్దార్ పురుషోత్తమ్ముడు,ఆర్ఐ తరుణ్,మండల సర్వేయర్ నాగభూషణం,వీఆర్ఓలు పాల్గొన్నారు.

# ముద్దాయి అరెస్ట్

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :**చాగలమర్రి పోలీస్ స్టేషన్ సి.ఆర్.నెంబరు 78/2025 యూ.ఎస్ 331(4), 305(ఏ) బిఎన్ఎస్ కేసులో ముద్దాయి అయిన కమలూరి షరీఫ్ ఏ మాబు షరీఫ్ ఏమాబు, వయస్సు 27 సం,మాబు షరీఫ్ చింతలచెరువు రోడ్, చాగలమర్రి గ్రామం చెందిన గురువారం ఆళ్లగడ్డ రూరల్ సర్కిల్ సిఐ మురళీధర్ రెడ్డి మరియు చాగలమర్రి ఎస్.ఐ.సురేష్ మరియు సిబ్బంది చాగలమర్రి గ్రామం నుండి మల్లె వేములకు వెళ్ళు దారిలో పంచాయితీదారుల సమక్షంలో ముద్దాయిని అరెస్టు చేసి అతని దగ్గర నుండి 04 తులాల బంగారు మరియు 56 తులాల వెండి ఆభరణాలు మొత్తం కలిపి నాలుగు లక్షల రూపాయల విలువగల బంగారు వెండి వస్తువులు స్వాధీనం చేసుకుని ముద్దాయిని అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం ఆళ్లగడ్డ జే ఎఫ్ సిఎం కోర్టు వారి వద్ద హాజరు పరచగా కోర్టు వారుముద్దాయికి రిమాండ్ ఇవ్వగా ముద్దాయినినంద్యాల సబ్ జైలుకు పంపడం జరిగినది.

## లబ్ధిదారులకు పెండింగ్ బిల్లుల చెల్లింపులపై మంత్రి బి.సి హర్షం



బి.సి జనార్ధన్ రెడ్డికి బొకే అందజేస్తున్న దృశ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** 2014 - 2019 మధ్య తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో అభివృద్ధి పనులు చేపట్టిన లబ్దిదారులకు గురువారంనాడు తన చేతులమీదుగా ఆయా బిల్లులను రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి అందజేస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బనగానపల్లెలోని క్యాంపు కార్యాలయంలో కాంట్రాక్టర్ల వ్యక్తిగత లబ్దిదారులను కలిసి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2017-2019 మధ్య కాలంలో నాటి ప్రభుత్వం ప్రతిపాదించిన మినీ గోకులం, సీసీ రహదారులు, ఐ.హెచ్.హెచ్.ఎల్ హార్టికల్చర్ కింద మంజూరైన పనులకు సకాలంలో పూర్తి చేసినప్పటికీ కాంట్రాక్టర్లకు వైకాపా ప్రభుత్వం ఎన్నిసార్లు ప్రాధేయపడినా బిల్లులు చెల్లించలేదని బిల్లులు చెల్లించాలని న్యాయస్థానం ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేయడం జరిగింది. దీంతో బనగానపల్లె నియోజకవర్గంలోని 5మండలాల్లో దాదాపుగా 376మంది లబ్దిదారులకు రూ. 73,28,299 నిధులను ప్రభుత్వం మంజూరు చేయడం జరిగింది. ఈ మొత్తం మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి చేతులమీదుగా లబ్దిదారులకు అందజేయడం జరిగింది.

## ఆవకోడా విత్తనంపై భరతమాత సూక్ష్మ చిత్రం


చిత్రకారుడు విజయ్ గీసిన భరతమాత సూక్ష్మ చిత్రం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** నేడు స్వాతంత్ర దినం సందర్భంగా ఆళ్లగడ్డకు చెందిన ప్రముఖ చిత్రకారుడు విజయ్ ఆవ కోడా విత్తనంపై భారతమాత సూక్ష్మ చిత్రాన్ని రంగుల్లో చిత్రీకరించారు. స్వాతంత్రమే మా జన్మ హక్కు అని నాటి దేశ నాయకుల నినాదమే బ్రిటిష్ పాలకులు మన దేశం నుండి పారద్రోలేలా చేశారు. సాధించిన స్వాతంత్రం తరువాత సాగిస్తున్న ప్రస్తుత దేశ నాయకుల కృషి ఫలితంగా నేడు మన భారతదేశం ప్రపంచ అభివృద్ధిలో ప్రముఖ పాత్ర పోషించ గలుగుతోందని చిత్రకారుడు విజయ్ అభిప్రాయపడు తూ భరతమాత సూక్ష్మచిత్రాన్ని ఆవ కోడా వితనంపై చిత్రీకరించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## పులివెందులలో ప్రజాస్వామ్యం గెలిచింది

**ఏపీ ఎస్ ఎస్ డి సి ఎల్ చైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డి..**



**డోన్,మేజర్‌న్యూస్ :** కడప జిల్లా పులివెందుల ఒంటిమిట్ట లలో జరిగిన జడ్పిటిసి ఉప ఎన్నికలలో టిడిపి ఘన విజయం సాధించడం ద్వారా ప్రజాస్వామ్యం గెలిచిందని ఏపీ ఎస్ ఎస్‌డిసిఎల్‌చైర్మన్ ధర్మారం సుబ్బారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని స్థానిక ఎమ్మెస్సార్‌కార్యాలయంలో ఉప ఎన్నికల విజయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూటిడిపి శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. మిఠాయిలు పంచిపెట్టి,పెద్ద ఎత్తున బాణాసంచా కాలుస్తూ సంతోషం వ్యక్తంచేశారు.ఈ సందర్భంగా ధర్మవరం సుబ్బారెడ్డిమాట్లాడుతూ వైఎస్ కుటుంబ అరాచక పాలనలో నలిగిపోయిన పులివెందుల ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా నియంత పాలనకు స్వస్తి పలికారని తెలియజేశారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కొనసాగుతున్న కూటమి ప్రభుత్వానికి ఉప ఎన్నికల విజయంతో మరింత బలం చేకూరిందన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు సీఎం శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ ఆర్ ఈ రాఘవేంద్ర గౌడ్ ,ప్యాపిలి మండల టిడిపిఅధ్యక్షులు గండికోట రామసుబ్బయ్య, అడ్వకేట్ అలా మల్లికార్జున రెడ్డి,పట్టణ టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు చక్రపాణి గౌడ్, పట్టణ తెలుగుత ప్రధాన కార్యదర్శి కేబుల్ కిరణ్, శేఖర్‌గౌడ్,నీలంప్రభాకర్,బోయ వీరాంజి,చనుగొండ్లకాశి,ఎర్రిస్వామిగౌడ్ పాల్గొన్నారు.

## వెల్దుర్తిలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ



**వెల్దుర్తి రూరల్ మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం నుండి ఎంపీడీవో సుహాసినమ్మ, డిప్యూటీ ఎంపీడీవో రవికిషోర్ డిప్యూటీ తహశీల్దార్ గురుస్వామిరెడ్డి ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీని జై భారత్ మాతాకు, జై భారత్ మాతాకు అంటూ గురువారం పాత బస్టాండ్ వరకు ర్యాలీని పంచాయతీ కార్యదర్శులు,వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది తదితరులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఆగస్టు 15వ తేదీన ప్రతి భారతీయుని ఇంటి పైన జాతీయ జెండా ఎగురవేయాలని ఎంపీడీవో సుహాసినమ్మ తెలిపారు.

## బస్సు సర్వీస్‌ను పునరుద్ధరించండి

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులకు బస్సు సర్వీస్ ను కొనసాగించి ఆదుకోవాలని గురువారం ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేస్తున్నారు. కర్నూల్ డిపో చెందిన బస్సు సర్వీస్ రోజు సాయంత్రం పాఠశాల వరకు వచ్చి పిల్లలను ఎక్కించుకొని వెళ్లేదాన్ని కానీ నెల రోజుల నుండి బస్సు సర్వీస్ రావడం లేదని నెల రోజుల నుండి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అందుకు కర్నూల్ డిపో యాజమాన్యం విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని బస్సు సర్వీస్ ను సాయంత్రం వేళలో పాఠశాల వరకు పునారిద్దరించాలని కర్నూల్ -2డిపో యాజమాన్యంకు విజ్ఞప్తి చేశారు.దీనిపై మండల విద్యాశాఖ అధికారులు, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవతీసుకువాలని పాఠశాల ప్రిన్సిపాల్ వంశీ మోహన్ పేర్కొన్నారు.

## దివ్యాంగుల పెన్షన్ తొలగింపు

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల వికలాంగుల పెన్షన్ సదరన్ సర్టిఫికెట్ల ను తనిఖీ చేసింది. తనిఖీలో భాగంగా చాగలమర్రి మండలంలో 697 మంది వికలాంగులకు పెన్షన్ ప్రతినెల వచ్చేది. రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల సదరన్ సర్టిఫికెట్లను మరి వారి మానసిక స్థితిని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో తనిఖీ చేయడం జరిగింది ఈ తనిఖీల్లో 40% శాతం తక్కువ ఉన్న వికలాంగుల పెన్షన్ మండలంలో 127 మందిని సచివాలయాల పరిధిలోతొలగించడం జరిగిందని ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ తెలిపారు పెద్ద వంగలి5, ముత్యాలపాడు8, చాగలమర్రి 4, ఒకటి నేలంపాడు 5, పెద్ద బోధనం8, చాగలమర్రి సచివాలయంమూడు13, గొడిగనూరు 6, మల్లివేముల 5, చాగలమరి సచివాలయం ఒకటి5, చాగలమర్రి సచివాలయంఐదు11, ముత్యాలపాడురెండు12, చాగలమరి సచివాలయం రెండు4,మద్దూరు11, డి వనిపెంట5, చింతలచెరువు13,చిన్న వంగలి9,శెట్టివీడు6 మంది పింఛన్లను తొలగించినట్లు ఆయన తెలిపారు. కాగా మండలంలో వికసిక్ 79, వినికిడి97 మెంటలి 15 లొకల్టర్ 432, మానసిక74 మొత్తం 697 గాను 127 మంది వికలాంగుల పింఛన్ తొలగించారని తెలిపారు.

# నంద్యాల జిల్లా కేంద్రంగా..టీటీడీ నకిలీ దర్శనం లెటర్స్ గుట్టు రట్టు

- **ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రతిప్రతినిధుల పేరుతో తయారీ**
- **గుర్తించిన టీటీడీ అధికారులు...నకిలీ గుట్టురట్టు**
- **ఎంపి శబరి ప్రతినిధుల ఫిర్యాదుతో కేసు నమోదు**
- **మంత్రులను వదలని వైనం- పోలీసుల అదుపులో సూత్రధారి**


వెంకటేశ్వర్లును విచారిస్తున్న పోలీసులు

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** నంద్యాల జిల్లా కేంద్రంగా టీటీడీ నకిలీ దర్శనం లెటర్ హెడ్స్ గుట్టు రట్టైంది. ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రజా ప్రతినిధుల పేరుతో నకిలీ లెటర్ హెడ్స్‌ను తయారు చేసి రాష్ట్ర వ్యాప్తంగా రూ. వేలకు అమ్ముతున్న వ్యవహారం బట్టబయలైంది. సూత్రదారి మంత్రులను వదలేదు. నకిలీ లెటర్ హెడ్స్‌ను టీటీడీ అధికారులు నంద్యాల ఎంపి బైరెడ్డి శబరి లెటర్ హెడ్‌ను గుర్తించి ఎంపికి సమాచారం అందించడంతో వ్యవహారం వెలుగు చూసింది. నంద్యాలలో ఎంపి శబరి ప్రతినిధులు పోలీసులకు ఫిర్యాదు చేయడం సూత్రదారిని పోలీసులు అదుపులోకి తీసుకోవడం నకిలీ బాగోతం అంశాలు వెలుగు చూడటం చకచక జరిగిపోయాయి. లెటర్ హెడ్స్‌ను ఎక్కడ తయారు చేస్తుంది, రాష్ట్రవ్యాప్తంగా ఎవరెవరికి అందజేశారన్న తదితర అంశాలను పోలీసులు సూత్రదారి నుంచి రాబట్టే ప్రయత్నం చేశారు. వివరాల్లోకి వెళ్లితే... నంద్యాల జిల్లా వెలుగోడు మండలం గుంతకందాల గ్రామానికి చెందిన ఇ. వెంకటేశ్వర్లు నంద్యాల పట్టణంలోని బైర్మల్‌వీధిలో నివాసం ఉంటున్నారు. వెంకటేశ్వర్లు సౌజన్య కాంప్లెక్స్ సమీపంలోని మీ సేవ కేంద్రంలో ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రజా ప్రతినిధుల లెటర్లను నకిలీవి తయారు చేయించారు. ప్రధానంగా టీటీడీ దర్శనం సిఫారస్ లెటర్లను రాష్ట్ర వ్యాప్తంగా అవసరమైన వారికి అందజేస్తూ వచ్చారు. ఇందుకు అవతలి వ్యక్తుల అవసరాన్ని బట్టి నగదును వసూలు చేస్తూ వచ్చారు. దర్శనం లెటర్లతోపాటు కొందరికి ఉద్యోగాలు ఇప్పిస్తానని సాక్ష్యాత్తు మంత్రుల లెటర్ల ను తయారు చేసి అందించిన ట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో నంద్యాల ఎంపి బైరెడ్డి శబరి లెటర్ ప్యాడ్‌ను జగదీష్ అనే వ్యక్తి తిరుమలలో అందజేశారు. లెటర్ హెడ్‌పై అనుమానం వచ్చిన దేవస్థానం అధికారులు నంద్యాల ఎంపిని సంప్రదించినట్లు తెలుస్తోంది. నకిలీ అని బయట పడటంతో నంద్యాలలోని ఎంపి కార్యాలయం ప్రతినిధులను ఆమె అప్రమత్తం చేసింది. కేంద్ర పుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ విశ్వనాథ్‌రెడ్డి నంద్యాల వన్ టౌన్ పోలీసులకు ఫోన్ చేశారు. సీఐ సుధాకర్‌రెడ్డి విచారణ చేపట్టారు. వెంకటేశ్వర్లును ముందుగా అదుపులోకి తీసుకున్నారు. వెంకటేశ్వర్లు సెల్‌ఫోన్ ఆధారంగా నివాసం ఉంటున్న గదితోపాటు సొంత గ్రామమైన గుంతకందాలలోపోలీసులు సోదాలు చేశారు. ఎంపి, ఎమ్మెల్యే, మంత్రుల, ఎమ్మెల్సీల లెటర్ ప్యాడ్‌లను గుర్తించారు. మంత్రి ఫరూక్ పేరుతో కొందరికి ఉద్యోగాలు ఇప్పిస్తానని తయారు చేసిన లెటర్ హెడ్‌లను పోలీసులు గుర్తించినట్లు తెలుస్తోంది. పోలీసుల విచారణలో వెంకటేశ్వర్లు లెటర్ హెడ్‌లను ముద్రించిన మీ సేవ కేంద్రం వివరాలతోపాటు నకిలీ లెటర్ హెడ్‌లను అందించిన వివరాలను బయట పెట్టినట్లు తెలుస్తోంది.


DR. BYREDDY SHABARI
Member of parliament
Nandyal constituency (AP)
19
FTKR No:-2025 19362
DRTKNo:-2025THL19362
Date:- 11/08/2025
To,
The addl,Executive officer,
Tirumal Tirupati Devastanam
TIRUMALA.
Reported on 12/08/2025
R.O office at tirumala.
sir,
I am to inform that sri/smt. D.Jagadeesh
resident of Nellore (Kavali) AP
and his family comparising of 5+1 member are
visiting Tirumala on 13/08/2025
Please provide accommodation to stay in tirumala on SPGL
and arrange the following
sevas SPT on 12/08/2025
Darshnam BREAK(GH) on 12/08/2025.
Thanking you
B. Purna chandrika
D. malli kalyan.
D. seshamma
B. Subbarao
B. sitamma.
Yours Sincerely,
Dr. Byreddy Shabari

ఎంపి నకిలీ సిఫారస్ లెటర్

**విచారణ జరుగుతోంది - సీఐ సుధాకర్‌రెడ్డి :**



నెల్లూరుకు చెందిన బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశాం. విచారణ పూర్తయిన తర్వాత పూర్తి వివరాలను వెల్లడిస్తాం.



**యువత చెడు మార్గంలో నడవద్దు - కేంద్ర ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్‌రెడ్డి :** యువత చెడు మార్గమును ఎంచుకుంటే ఇబ్బందులు పడతారు. నంద్యాల ఎంపి బైరెడ్డి శబరి లెటర్‌ను ఫోర్జరీ చేసిన వెంకటేశ్వర్లుపై పోలీసులకు ఫిర్యాదు చేశాం. బుధవారం టీటీడీ జెయిఓ కార్యాలయం వద్ద నెల్లూరుకు చెందిన చంద్రకళ కుటుంబం దర్శనానికి వెళ్ళగా నకిలీ లెటర్ ప్యాడ్ బయటపడింది. బాధితులకు పోలీసులు తప్పక న్యాయం చేస్తారు.

## ఉప్పొంగిన మండలంలోని వాగులు, వంకలు

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** అల్పపీడన ప్రభావంతో గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు మండలంలోని వాగులు, వంకలు ఉప్పొంగి పంట పొలాలు జలమయమయ్యాయి. మండలంలోని శివపురం వద్ద గల పెద్దవాగు ఉదృతంగా ప్రవహిస్తుంది. దీంతో మండలంలోని దాదాపు 20 గ్రామాలకు రాకపోకలు అంతరాయం కల్గింది. శివపురం, శింగరాజుపల్లి, గుమ్మడాపురం, ముసలిమడుగు, ఎర్రమటం, తదితర గ్రామాల ప్రజలు వాగును దాటేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రమాదమని తెలిసినా తప్పని పరిస్థితుల్లో కొంత మంది ప్రజలు ఆటోలు, బస్సుల్లో వాగును దాటుకుంటూ వెళ్లారు. తహశీల్దార్ ఉమారాణి సంఘటనా స్థలానికి చేరుకుని వాగు ఉదృతిని పరిశీలించారు. వరద నీరు తగ్గే వరకు ప్రజలు వాగు దాటవద్దని హెచ్చరికలు జారీ చేశారు. ఈ వర్షాల వల్ల కొత్తపల్లి, బండినాయనిపాలెం, జి.పుల్లారెడ్డి చెరువులు నిండిపోయాయి.


ఉదృతంగా ప్రవహిస్తున్న పెద్దవాగు వాగును దాటుతున్న ప్రజలు

దుద్యాల వద్ద గల సుద్దవాగు ఉదృతంగా ప్రవహించింది. దీంతో పలు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాలు విస్తారంగా కురుస్తుండటంతో మొక్కజొన్న, వరి పంటల్లో నీరు చేరి జలమయమయ్యాయి. ఇలాగే వర్షం కురిస్తే పంటలకు నష్టం వాటిల్లుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

## అదృశ్యమైన వ్యక్తి శవమై తేలాడు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలోని కృష్ణానగర్‌లో నివాసముంటున్న విశ్వనాథ్ గౌడ్(36) అనే వ్యక్తి ఈ నెల 11న అదృశ్యమై గురువారం కోడుమూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని రామాపురం గ్రామం వద్ద హంద్రీనీవా కాలువలో శవమై తేలాడు. 4వ పట్టణ పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఈ నెల 11వ తేదీన తన భర్త విశ్వనాథ్ గౌడ్ ఇంటి నుండి ఆఫీస్‌కు వెళ్లి తిరిగి రాలేదని 12వ తేదీన భార్య నాగమణి ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేపట్టగా సఫా ఇంజనీరింగ్ కాలేజీ వద్ద మృతుడి ద్విచక్ర వాహనం లభించిందని అక్కడి నుండి విచారణ చేపడుతుండగా గురువారం కోడుమూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని రామాపురం వద్దనున్న హంద్రీనీవా కాలువలో కోడుమూరు పోలీసులకు శవమై కనిపించాడని తెలిపారు. ఇది ప్రమాదవశాత్తు జరిగిందా..ఇతర వేరే కారణాలు ఏమైనా ఉన్నాయా అనే దానిపై విచారణ చేపడుతున్నామన్నారు. పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామన్నారు. పోస్టుమార్టం ఆధారంగా మృతికి గల కారణాలు తెలుస్తాయని తెలిపారు. ప్రస్తుతం అనుమానస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని 4వ పట్టణ ఎస్ఐ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.


విశ్వనాథ్ గౌడ్ (ఫైల్‌ఫోటో)

## 16న కృష్ణాష్టమి జన్మదిన వేడుకలు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఈనెల 16వ తేదీన శ్రీకృష్ణా జన్మాష్టమి సందర్భంగా ఉమ్మడి కర్నూలు జిల్లాలో నాలుగు కేంద్రాలలో గోపూజ కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వెంకటరెడ్డి తెలిపారు. పట్టణంలోని పద్మావతినగర్‌లోని శ్రీకృష్ణ మందిరం, కోవెలకుంట్ల మండలం రేవనూరు గ్రామంలోని శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం, కల్లూరు మండలం పెద్దటేకూరులోని శ్రీరుక్మిణి పాండురంగ స్వామి దేవస్థానంలోని గోశాలలో, ఆదోని మండలం సలకలకొండ కృష్ణాష్టమి కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన బ్యానర్లను స్థానిక ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. శ్రీకృష్ణ మందిర నిర్వాహకు లు విజయచంద్రుడు, ధర్మ ప్రచారకులు జయదేవానందస్వామిలు పాల్గొన్నారు.


శ్రీకృష్ణా జన్మాష్టమి వేడుకల బ్యానర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

### జిల్లాలో ఉన్న అన్నీ చెరువులను

# నీటితో నింపేలా చర్యలు తీసుకుంటున్నాం

**ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



**కర్నూలు, మేజర్ న్యూస్ :** ఈ ఏడాది జిల్లాలో ఉన్న అన్ని చెరువు లను నీటి తో నింపేలా చర్యలు తీసుకుంటున్నాం అని వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా రాష్ట్ర ముఖ్య మంత్రికు తెలియజేశారు.గురువారం సాయం త్రం విజ యవాడ నుండి రాష్ట్ర ము ఖ్యమంత్రి సాగునీటి సంఘాల తో నిర్వహిం చిన వీడియో కాన్ఫరెన్స్ లో కర్నూలు నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ వెడల్పు పనులు వంద శాతం పూర్తయ్యాయని తెలిపా రు.. తద్వారా హెచ్ఎన్ఎస్ఎస్ కాలువలో 3,8 50 క్యూసెక్కుల నీరు వెళుతూ ఉందని తెలిపారు. అందువల్ల జిల్లాలో ఈ ఏడాది వ్యవసాయం అభివృద్ధి అయ్యే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు.. గత సంవత్స రం ఉమ్మడి జిల్లా లో 68 చెరువు లను మార్చి 31 వరకు నీటి తో నింపడం చేశా మని, ఈ ఏడాది కూడా అదే విధంగా 68 చెరువులతో పాటు వాటితో అనుసంధానం గా ఉన్న చెరువులను నింపేందుకు కూడా చర్యలు తీసుకుంటున్నా మని తెలి పారు.. అదే విధంగా భూగర్భ జలాలను పెంచే విధంగా చెక్ డ్యాములు, రాక్ ఫిల్ డ్యాం లు మంజూరు చేస్తున్నామని కలెక్టర్ సీఎం కు వివరించారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి కర్నూలు జిల్లాలో గ్రౌండ్ వాటర్ లెవెల్ గురించి ప్రస్తావిస్తూ గత సంవ త్సరం భూగర్భ జల స్థాయి ఇదే నెల 8.57 మీటర్లు ఉండగా, ఈ నెల 7.80 మీటర్లు ఉందని, ం0.77 మీ పెరిగిందని పేర్కొన్నా రు. వీడియో కాన్ఫరెన్స్ లో ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ కబీర్ బాషా, ఎస్ఈ బాలచంద్రా రెడ్డి, హెచ్ఎన్ ఎస్ ఎస్ ఎస్ఈ పాండు రంగయ్య,ఇరిగేషన్ ఈఈ వెంకట్రాము డు, గ్రౌండ్ వాటర్ డిడి శ్రీనివాసులు, ఎల్ ఎల్ సి జిల్లా నీటి సంఘం అధ్యక్షులు టిప్పు సుల్తాన్, మాధవరం డిస్ట్రిబ్యూటర్ అధ్య క్షులు ఆనంత సేనా రెడ్డి, పెద్ద కడబూర్ అధ్యక్షులు రమాకాం త రెడ్డి మరియు నీటి సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్ర గవర్నర్ తేనేటీ విందుకు కరాటే క్రీడాకారుడు ఎంవి.శ్రీదినేష్



**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ఇచ్చే తేనేటి విందు కార్యక్రమాన్ని విజయవాడ కేంద్రంగా ఏర్పాటు చేయనున్నారు. ఈ కార్యక్రమా నికి కర్నూలు జిల్లాకు చెందిన కరాటే క్రీడాకారుడు ఎంవి శ్రీదినేష్‌ను ఆహ్వానిస్తూ గురువారం రాష్ట్ర గవర్నర్ కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డా యి. నగరంలోని బాలాజీ నగర్‌లో నివాసముంటున్న శోభ, శ్రీనివాసులు దంపతుల కుమారుడు శ్రీదినేష్ ప్రస్తుతం ఓ ప్రైవేటు పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. శ్రీదినేష్ ఇటీవల కాలంలో కేరళలో జరిగిన అండర్- 17జాతీయ స్థాయి కరాటే పోటీలలో పాల్గొని కాంస్య పథకం సాధించాడు. 2024జూన్‌లో పూణేలో నిర్వహించిన అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీల్లో స్వర్ణ పతకం సాధించాడు.

## ఖాళీ స్థలాలు అపరిశుభ్రంగా ఉంచవద్దు

**- నగరపాలక సంస్థ కమీషనర్ పి విశ్వనాథ్**

**కర్నూలు క్రైం, మేజర్ న్యూస్ :** నగర పరిధిలో ఉన్న ఖాళీ స్థలాలను యజమానులు అపరిశుభ్రంగా ఉంచరాదని, తక్షణమే పిచ్చిమొక్కలు, చెత్తాచెదారం తొలగించాలని నగరపాలక కమీషనర్ పి విశ్వనాథ్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు పెరిగి దోమలకు, పశువులకు నిలయంగా మారుతున్నాయన్నారు. దోమలు వృద్ధి చెంది నివాసాల్లోకి ప్రవేశిస్తున్నాయని, క్రిమికీటకాలు, పాములు సంచరించే అవకాశం ఉందన్నారు. అపరిశుభ్రంగా ఉన్న ఖాళీ స్థల యజమానులకు ఇప్పటికే నోటీసులు జారీ చేస్తున్నామని తదనంతరం చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. నోటీసులు అందేంత వరకు ఉండకుండ యజమానులు వెంటనే తమ ఖాళీ స్థలాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.





## బ్లాక్ బర్లి పొగాకుసాగుచేయవద్దు

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** జిల్లా రైతులు బ్లాక్ బర్లి పొగాకును సాగు చేయవద్దని జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రభుత్వం నిర్దిష్టమైన ఆదేశాలను జారీ చేసిందన్నారు. తెల్ల బర్లి, వర్జినియా, ఎఫ్‌సివి పొగాకు రకాలను సాగు చేసే రైతులు ముందస్తుగా కంపెనీలతో లిఖి త పూర్వక ఒప్పందం చేసుకోవాలని కో రారు. ఒప్పందం లేకుండా అధిక ఎక రాల్లో సాగు చేస్తే ప్రభుత్వం బాధ్యత తీసుకోదన్నారు. కంపెనీ జారీ చేసిన ఒప్పందం ప్రకారం నాణ్యత ప్రమాణా లను పాటిస్తూ పొగాకు సాగు చేయాలని కోరారు.

## క్లస్టర్ పాఠశాలలకు కంప్యూటర్ సిస్టమ్‌లు పంపిణీ



హెచ్ఎంలకు కంప్యూటర్లు అందచేస్తున్న ఎంఈఓలు

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర విద్యా శాఖలో పాఠశాలల పునర్నిర్మాణం, క్లస్టర్ స్కూళ్ల పునర్వ్యవస్థీకరణ వంటి కీలక మార్పుల్లో భాగంగా క్లస్టర్ పాఠశాలలను బలోపేతం చేస్తూ బాధ్యతల వికేంద్రీకరణ లో భాగంగా కంప్యూటర్ సిస్టమ్‌లు పంపిణీ చేయబడ్డాయి. ఈ క్రమంలో కల్లూరు మండలంలోని 9క్లస్టర్ పాఠశాలలకు చెందిన కంప్యూటర్ సిస్టమ్‌లను క్లస్టర్ ప్రధానోపాధ్యాయులకు గురువారం మండల విద్యాధికారులు ఎం శ్రీనివాసులు, వనజ కుమారిలు అందచేశారు. క్లస్టర్ పరిధిలోని పాఠశాలల ఆన్‌లైన్ రిపోర్టులు, సమాచారం, విద్యార్థుల నమోదు, ఉపాధ్యాయుల వివరాలు, ప్రభుత్వ పథకాల అమలు, అలాగే విద్యా శాఖ నుండి అందే ఇతర ఆన్‌లైన్ పనులను సమర్థవంతంగా, సమయానికి, ఆలస్యం లేకుండా నిర్వహించడానికి ఈ కంప్యూటర్ సిస్టమ్‌లను వినియోగించాలని ఎంఈఓలు క్లస్టర హెచ్‌ఎంలకు సూచించారు.









## హర్ ఘర్ తిరంగా పై భారీ ర్యాలీ





ర్యాలీ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

**హొళగుంద,మేజర్‌న్యూస్:** 79వ స్వాతంత్ర దినోత్సవంలో భాగంగా గురవారం కూటమి నాయకులు హర్ ఘర్ తిరంగపై హొళగుం దలో భారీ కార్యక్రమం నిర్వహిం చారు. గ్రామంలో నాయకులు విద్యార్థులు బ్యానర్‌ను పట్టుకుని ర్యాలిని చేపట్టారు. ఈ కార్యక్రమం కూటమి నాయకులు,కార్యకర్తలు,విద్యార్థులు పాల్గొన్నారు.

















